ప్రజాశక్తి

ఆదివారం 20 ఆగస్టు 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

పంచాయతీ ఎన్నికలు ప్రశాంతం

- ప్రకాశంలో సర్పంచ్ స్థానం టిడిపి కైవశం
- బాపట్లలో ఒకటి వైసిపికి.. మరొకటి జనసేనకి..
- వార్డు స్థానాల్లో ప్రకాశంలో టిడిపికి 8.. వైసిపికి 7..
- బాపట్లలో వైసిపికి 6.. టిడిపికి 5..

ధృవీకరణ పత్రంతో పాకల సర్పంచ్ చంద్రశేఖర్, పావులూరు సర్పంచ్ లుదియమ్మ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్, బాపట్ల జిల్లా

స్థానిక సంస్థలలో ఏర్పడిన ఖాళీ భర్తీ కోసం శనివారం నిర్వహించిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. సాయంత్రానికి వెల్లడైన ఫలితాలను పరిశీలిస్తే.. ప్రకాశం జిల్లాలో ఎన్నికలు జరిగిన ఒక్క శింగరాయ కొండ మండలం, పాకల సర్పంచ్ స్థానంలో టిడిపి మద్దతుదారు విజయం సాధించారు. వార్డు స్థానాలు మొత్తం 15 కాగా ఎనిమిది టిడిపి, ఏడు వైసిపి మద్దతుదారులు దక్కించుకున్నారు. బాపట్ల జిల్లాలో రెండు సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరగ్గా.. ఇంకొల్లు మండలం, పావులూరులో వైసిపి, చుండూరు మండలం, మున్నంగివారిపాలెంలో జనసేన మద్దతుదారు విజయం సాధించారు. మొత్తం 11 వార్డు స్థానాల్లో వైసిపికి 6, టిడిపి మద్దతుదారులు గెలుసుకున్నారు.

రెండు జిల్లాలో చెదురుమొదురు సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ప్రకాశం జిల్లా, కొండపి నియోజక వర్గంలో పలు మండలాల్లో ఉప ఎన్నికల నేపథ్యంలో టంగుటూరులో పోలీసులు కఠిన మైన ఆంక్షలు విధించారు. నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఇద్దరు నేతలు టంగుటూరు మండలానికి 2లో

టంగుటూరులో ఎమ్మెల్యే స్వామికి హౌస్ అరెస్టు నోటీసు ఇస్తున్న పోలీస్

విద్యావ్యవస్థను

నీరుగార్చే విధానాలు మానుకోవాలి

- జీవో నెం.117ను రద్దు చేయాలి
- కలెక్టరేట్ వద్ద ఫ్యాప్టో నేతల నిరసన

8లో

రాస్తారోకో చేస్తున్న మృతుల బంధువులు, ఇన్‌సెట్లో మృతిచెందిన యువకులు (ఫైల్)

ఘోరం

- మోటారుసైకిల్‌ను ఢీకొన్న లారీ
- ముగ్గురు యువకులు దుర్మరణం
- న్యాయం చేయాలని జాతీయ రహదారిపై మృతుల బంధువుల రాస్తారోకో

3లో

ఓట్ల తొలగింపులో వైసిపి అక్రమాలు

కేంద్ర ఎన్నికల సంఘానికి ఎమ్మెల్యే ఏలూరి లేఖ

6లో

డ్రాపవుట్ విద్యార్థుల వివరాలపై అనుబంధ శాఖల అధికారులతో సమీక్ష చేస్తున్న జిల్లా కలెక్టరు రంజిత్ బాషా

డ్రాపవుట్స్‌ను గుర్తించండి

బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో డ్రాప్ అవుట్స్ విద్యార్థులను గుర్తించి పాఠశాల, కళాశాలల్లో చేర్పించాలని జిల్లా కలెక్టరు పి రంజిత్‌బాషా తెలిపారు. డ్రాప్ అవుట్స్ విద్యార్థుల వివరాలపై అనుబంధ శాఖల అధికారులతో శనివారం ఆయన తన చాంబర్లో సమావేశం నిర్వహించారు. బడి ఈడు పిల్లలంతా తప్పనిసరిగా విద్య అభ్యసించేలా పర్యవేక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 6 నుంచి 18 సంవత్సరాల లోపు వయసు ఉన్న చిన్నారుల వివరాలను స్టూడెంట్ ఇన్ఫో పోర్టల్‌లో నమోదు చేశారని తెలిపారు. 47 వేల మంది విద్యార్థులు పాఠశాలల్లో చేరాల్సి ఉండగా, 50 శాతం పైగా విద్యార్థులు కళాశాలలో చేరినట్లు నివేదికలు ఉన్నాయన్నారు. మిగిలిన 23,248 మంది విద్యార్థుల వివరాలలో స్పష్టత లేకపోవడంపై కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థుల వివరాలు నమోదు చేయకుండా ఏం చేస్తున్నారని విద్యాశాఖ అధికారులపై మండిపడ్డారు. 9,485 మంది విద్యార్థులు బాపట్ల జిల్లాలోనే ఆయా కళాశాలల్లో ఇంటర్మీడియట్ కోసం చేరారని తెలిపారు. మిగిలిన 700 మంది విద్యార్థుల వివరాలు నేటికీ సేకరించకపోవడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. పాఠశాలల్లో 5,121 మంది విద్యార్థులు డ్రాప్ అవుట్స్ జాబితాలోనే ఉండడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ఆ విద్యార్థులంతా ఎక్కడ ఉన్నారో, ఏం చేస్తున్నారో, ఏం చదువుతున్నారో సమగ్ర వివరాలు సేకరించి స్టూడెంట్ ఇన్ఫోలో నమోదు చేయాలని ఆదేశించారు. వలసలు, శాశ్వత వలసలు, మృతులు, అనారోగ్యంతో ఇంట్లోనే ఉన్న వారి వివరాలపై స్పష్టంగా నివేదిక ఇవ్వాలన్నారు. సమావేశంలో ఇంటర్మీడియట్ బోర్డ్ డివిజనల్ ఆర్ఐఓ ఆంజనేయులు, ఏఎస్ఓ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు సివిల్ సర్వీసెస్ కోచింగ్ పరీక్ష

జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి జె రాజాదెబోరా

ప్రజాశక్తి-బాపట్ల

ఏపి స్టడీ సర్కిల్ సివిల్ సర్వీసెస్ కోచింగ్ ప్రవేశ పరీక్షలకు ఎంపికైన అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకొని ఆగస్ట్ 20న జరిగే పరీక్షకు హాజరు కావాలని బాపట్ల జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారిత అధికారి జె రాజా దెబోరా శనివారం తెలిపారు. 1,108 మంది అభ్యర్థులు సివిల్ సర్వీసెస్‌కు ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్ ప్రోగ్రామ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతిలో ఏపి స్టడీ సర్కిల్ శాఖల్లో ప్రారంభం కానున్న గ్రూప్-1, గ్రూప్-2 పరీక్షలకు అభ్యర్థులు ఎంచుకున్న ప్రవేశ పరీక్షా కేంద్రాల నుంచి ఇప్పటికే, అభ్యర్థులకు వ్యక్తిగతంగా గడచిన 10 రోజుల్లో మూడుసార్లు ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం అందించారు. మరికొంతమంది అభ్యర్థులు ఇంకా హాల్ టిక్కెట్లు డౌన్ లోడ్ చేసుకోలేదు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లను apstde.apcfss.in పోర్టల్ నుంచి డౌన్లోడ్ చేసుకొని ఆగస్టు 20న జరిగే పరీక్షకు హాజరు కావాలని తెలిపారు. పరీక్ష భౌతిక రీతిలో ఉంటుందన్నారు. ఓఎంఆర్ షీట్లో సమాధానానికి ప్రశ్నపత్రం బహుళ ఎంపిక విధానంలో ఉంటుందన్నారు. రెండు గంటల సమయం వ్యవధిలో వంద ప్రశ్నలకు సమాధానాలు పూర్తి చేయాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు పరీక్షకు హాజరు కావాలని రాజ్ దెబోరా తెలియజేశారు.

విద్యుత్ ఉద్యోగులకు వేతన ఒప్పందంలో అన్యాయం

నిరసన తెలుపుతున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-దరిశి

విద్యుత్ ఉద్యోగులకు వేతనం ఒప్పందంలో రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేస్తోందని సిఐటియు దరిశి నియోజకవర్గ కార్యదర్శి తాండవ రంగారావు అన్నారు. శనివారం సిఐటియు ఆధ్వర్యంలో దరిశి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఉద్యోగులు, కార్మికులకు వేతనం ఒప్పందంలో అన్యాయం చేసిందని, నెలకు రూ.10 వేలు నష్టపోతున్నారని విమర్శించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయంలో ఎఇకి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమానికి బి రమణారెడ్డి అధ్యక్షత వహించగా నాయకులు కార్తీక్, వలి, సాంబశివారెడ్డి, రామారావు, శ్రీనివాసరావు, సిఐటియు నాయకులు కాలేబాషా, నారాయణ, జాన్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికలు ప్రశాంతం

(మొదటిపేజీ తరువాయి)

చెందినవారు కావడంతో కఠినమైన ఆంక్షలు విధించక తప్పని పరిస్థితి నెలకొంది. 144వ సెక్షన్ అమలులోకి తెచ్చి ఇద్దరు ప్రధాన నేతలను పోలీసులు బయటికి రాకుండా కట్టడి చేశారు. శనివారం ఉదయం ఆరు గంటలకే కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్వగ్రామమైన టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెం గ్రామానికి పోలీసులు వెళ్లి హౌస్ అరెస్ట్ చేస్తున్నట్లు చెప్పి.. ఎమ్మెల్యే స్వామికి నోటీసులు అందజేశారు. అదేవిధంగా వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబును కొండపి రోడ్డులోని కార్యాలయం నుంచి బయటకు రాకుండా పోలీసులు కట్టడి చేశారు. దీంతో ఇక్కడ ఉప ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మొత్తంగా రెండు జిల్లాల్లో ఎన్నికలు ప్రశాంతంగా ముగియటంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

మహారాజశ్రీ ఒంగోలు రెండవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు ఒంగోలు

IA NO : 465/2023
IA NO : 50/2020
IA NO : 471/2013
OS NO : 10/2005

1.పువ్వాడ సుశీలమ్మ(డైడ్) వగైరా ... పిటీషనర్లు
వర్సెస్
1.CH శ్రీనివాసరావు(డైడ్) వగైరా... రెస్పాండెంట్స్

ప్రకటన

పై నెంబరు ఫైనల్ డిక్రీ పిటిషన్ వ్యవహారంలో నాలుగవ రెస్పాండెంట్ కు నోటీసును కోర్టు ద్వారా రిజిస్టర్ పోస్టు ద్వారా జారీ చేయుట కష్టసాధ్యం చేసినందున కోర్టు వారు ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ ప్రకటన చేయడమైయినది నాలుగో రెస్పాండెంట్ అగు పువ్వాడ కమలాకరరావు తండ్రి కృష్ణస్వామి డోర్ నెంబర్45-1-150(2) కొత్తపట్నం రోడ్డు, ఒంగోలు అనువారు తమకు గల ఏదేని అభ్యంతరములను స్వయంగా గాని వకిలు ద్వారా గాని తేదీ: 06-09-2023 ది న ఉదయం 10:30 కి పై కోర్టులో తెలియపరచవచ్చు లేని ఎడల అతని పరోక్షమున తీర్మానములు జరుగునని ఇందు మూలముగా తెలియపరచడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు
తేది:14-08-2023
ఇట్లు
నల్లమల్లి లక్ష్మీనారాయణ
న్యాయవాది మరియు నోటరీ
గాంధీ రోడ్డు, ఒంగోలు

మహారాజశ్రీ ఒంగోలు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS NO :170/2011

Between
పారాకల్లు తంగరాజు మరియు ఇతరులు ..వాదులు
మరియు
మోరవినేని వేణుగోపాలరావు మరియు ఇతరులు
.... ప్రతివాదులు

To
D14)సుతారం త్రినాధ్ తండ్రి వెంకటరమణయ్య వయస్సు 25సంవత్సరాలు హిందూ ప్రైవేటు ఉద్యోగి.
D15) సుతారం ఝాన్సీ తండ్రి లెట్ వెంకట రమణయ్య, వయస్సు 23 సం.హిందూ
D16) సుతారం యమునా
తండ్రి లేట్ వెంకటరమణయ్య వయస్సు 21 సంవత్సరం హిందూ పై వారి అందరి నివాసం, చెరువు కొమ్ము పాలెం గ్రామం,ఒంగోలు మండలం, ప్రకాశం జిల్లా

పై నెంబర్ దావాలో కోర్టు వారు మీకు అనేక పర్యాయములు నోటీసులు పంపగా మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు కావున కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం తేదీ 15-09-2023 నకువాయిదా వేసి ఉన్నారు ఆ రోజు ఉదయం 10:30 కి పై తెలిపిన కోర్టులో మీరు స్వయంగా గాని లేదా మీ ఏజెంట్ ద్వారా గాని సంజాయిషీ తెలుపుకొనవలెను లేని యెడల కోర్టు వారు మీకు పరోక్షమున తీర్మానించ బడును

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
మేకల రామమూర్తి
అడ్వకేట్, ఒంగోలు

మహారాజశ్రీ ఒంగోలు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.P NO :18/2022

Between
అబ్బూరి రామయ్య .....పిటిషనరు
మరియు
నల్లూరి సుబ్బారావు వగైరాలు ......రెస్పాండెంట్స్
To
గొట్టిపాటి సురేష్ బాబు
తండ్రి గొట్టిపాటి తిరుమలయ్య
నివాసం బొల్లపల్లి గ్రామం, మార్టూరు మండలం,
ప్రస్తుతం బాపట్ల జిల్లా.

పై నంబరు creditor IP లో రెండో రెస్పాండెంట్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించిననూ మీరు కోర్టు నోటీసులు తీసుకొన నందున కోర్టు వారు మీకు నోటీసులు జారీ చేయ నిమిత్తం తేది 01.09.2023 నకు వాయిదా వేసి ఉన్నారు సదరు వాయిదా ను ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయమని ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు కావున మీరు పై తెలిపిన రోజు న ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పై తెలిపిన కోర్టులో మీరు స్వయంగా గాని లేదా లాయర్ గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచుకొనగలరు లేనియెడల మీకు పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
గుడిపూడి సురేంద్ర
ఎం.ప్రమోద్
జె.అనిల్ కుమార్
పిటిషనర్ తరపున
న్యాయవాదులు, ఒంగోలు

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO: 96/2020

విజయ బ్యాంక్ (ప్రస్తుతము బ్యాంక్ ఆఫ్ బరోడ) బేస్తవారిపేట, రిప్రెజెంటెడ్ బై ఇట్స్ మేనేజర్ ..వాది
వర్సస్
మోక్షగుండం చిన్న అంకయ్య వగైరాలు
..ప్రతివాదులు

To
1వ ప్రతివాది చిరునామా
మోక్షగుండం చిన్న అంకయ్య తండ్రి కాశయ్య, వయస్సు 49 సంవత్సరాలు, వ్యవసాయం, డోర్ నెం 7-50ఏ, పూసలపాడు గ్రామం, బెస్తవారి పేట మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని వాది దావా పరిహార నిమిత్తము దావా దాఖలు చేసి మీకు దావా సమన్లు అనేక పర్యాయములు పంపగా తిరస్కరించు చున్నందున పేపరు ప్రకటన ద్వారా దావా సమన్లు జారీ అగుటకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. మీ సమన్లు నిమిత్తం వాయిదా 24-08-2023వ తేదీన యుండి యున్నది. సదరు తేదీన ఉదయం 10:30 ని.లకు శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించేదరని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ 19-08-2023
ఇట్లు
శ్రీమతి కాల్వ సత్యసులోచన
వాది తరుపు అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం. 9490040889

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO: 67/2020

విజయ బ్యాంక్ (ప్రస్తుతము బ్యాంక్ ఆఫ్ బరోడ) బేస్తవారిపేట, రిప్రెజెంటెడ్ బై ఇట్స్ మేనేజర్ ..వాది
వర్సస్
కొండెపోగు ఆనందం వగైరాలు ..ప్రతివాదులు

To
1వ ప్రతివాది చిరునామా
కొండెపోగు ఆనందం తండ్రి పెద్ద కోటయ్య, వయస్సు 45 సంవత్సరాలు, జేసీ అగ్రహారం గ్రామం, పిటికాయగుళ్ళ పోస్టు, బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.
2వ ప్రతివాది చిరునామా
పుల్లుకూరి మారియన్ తండ్రి కృపయ్య, వయస్సు 44 సంవత్సరాలు, భూపతిపల్లి గ్రామం, బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని వాది దావా పరిహార నిమిత్తము దావా దాఖలు చేసి మీకు దావా సమన్లు అనేక పర్యాయములు పంపగా తిరస్కరించు చున్నందున పేపరు ప్రకటన ద్వారా దావా సమన్లు జారీ అగుటకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. మీ సమన్లు నిమిత్తం వాయిదా 24-08-2023వ తేదీన యుండి యున్నది. సదరు తేదీన ఉదయం 10:30 ని.లకు శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించేదరని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ 19-08-2023
ఇట్లు
శ్రీమతి కాల్వ సత్యసులోచన
వాది తరుపు అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం. 9490040889

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO: 88/2020

విజయ బ్యాంక్ (ప్రస్తుతము బ్యాంక్ ఆఫ్ బరోడ) బేస్తవారిపేట, రిప్రెజెంటెడ్ బై ఇట్స్ మేనేజర్ ..వాది
వర్సస్
దేమా సుగుణమ్మ వగైరాలు .. ప్రతివాదులు

To
1వ ప్రతివాది చిరునామా
దేమా సుగుణమ్మ భర్త దాస్, వయస్సు 39 సంవత్సరాలు, డోర్ నెం 3-87ఏ, ఖాజీపురం గ్రామం, బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.
2వ ప్రతివాది చిరునామా
మర్రి అబ్రహం తండ్రి ఆరోన్, వయస్సు 58 సంవత్సరాలు, వ్యవసాయం, భూపతిపల్లి గ్రామం,బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని వాది దావా పరిహార నిమిత్తము దావా దాఖలు చేసి మీకు దావా సమన్లు అనేక పర్యాయములు పంపగా తిరస్కరించు చున్నందున పేపరు ప్రకటన ద్వారా దావా సమన్లు జారీ అగుటకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. మీ సమన్లు నిమిత్తం వాయిదా 24-08-2023వ తేదీన యుండి యున్నది. సదరు తేదీన ఉదయం 10:30 ని.లకు శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించేదరని ఇందుమూలంగా తెలియ జేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ 19-08-2023
ఇట్లు
శ్రీమతి కాల్వ సత్యసులోచన
వాది తరుపు అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం. 9490040889

మహారాజశ్రీ ఒంగోలు అడిషినల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.యస్.నం.28/2017

మట్టే సుబ్బరత్తమ్మ .... వాది
మరియు
సారెకొక్కు క్వీన్ ఎలిజబెత్ మరియు 2ఇతరులు
...ప్రతివాదులు

To
2వ ప్రతివాది) కాకుమాను శరత్ చంద్, తండ్రి (లేటు)కాకుమాను త్యాగరాజు,క్రిష్టియన్, వయస్సు 42 సం.లు, ఉద్యోగి,
3వ ప్రతి వాది)కాకుమాను పవన్ చంద్ ,తండ్రి (లేటు) కాకుమాను త్యాగరాజు, క్రిష్టియన్, వయస్సు 39 సం.లు, ఉద్యోగి,
పై ఇరువురి యొక్క నివాసం:
డోరు నెం.35-1-48(13). దేవుడు చెరువు, ఒంగోలు టౌన్, ప్రకాశం జిల్లా.

పై నంబరు దావాలో 2,3 ప్రతివాదులు అయిన మీకు కోర్టుద్వారా పంపిన నోటీసులు తీసుకోనందున మీకు నోటీసులు జారీ చేయు నిమిత్తము తేది 22.09.2023కు వాయిదా వేసి మీకు నోటీసును పేపర్ ప్రకటన ద్వారా తెలియపరచ వలసినదిగా ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున మీరు పై తెలిపిన వాయిదా తేదీన ఉదయం 10:30 ని.లకు పై తెలిపిన కోర్టులో స్వయముగా గానీ, లేదా ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలను తెలియపరచు కొనవలసినది, లేని యెడల మీ పరోక్షమున దావాను విచారించి తీర్మా నించబడును.

// కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు
తేది: 19-08-2023
ఇట్లు
డి.యస్.కె.చక్రవర్తి,
టీ.జొసఫ్
కె.బెంజిబాబు,
డి.నవీన్ కుమార్‌రెడ్డి,
న్యాయవాదులు, ఒంగోలు,
ప్రకాశం జిల్లా.
సెల్: 9440744584.

ఘోరం..

- మోటారు సైకిల్‌ను ఢీకొన్న లారీ
- ముగ్గురు యువకుల దుర్మరణం
- 7 గంటల పాటు బంధువుల రాస్తారోకో
- సబ్‌కలెక్టర్ హామీతో ఆందోళన విరమణ

ప్రజాశక్తి-తర్లుపాడు / కొనకనమిట్ల

మండలంలోని కలుజువ్వలపాడు ఎస్సీ కాలనీ సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం అర్ధరాత్రి సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి 12:30 గంటల సమయంలో మార్కాపురం-కనిగిరి జాతీయ రహదారిపై ఈ దుర్గటన చోటు చేసుంది. ఒంగోలు వైపు నుంచి వస్తున్న ఇసుక లోడు లారీ మార్కాపురం వైపు నుంచి వెళ్తున్న మోటార్ సైకిల్‌ను ఢీకొట్టడంతో ఈ సంఘటన చోటు చేసుకుంది. మృతి చెందిన వారు కొనకనమిట్ల మండలం అంబాపురం, సలకనూతల గ్రామాలకు చెందిన ముగ్గురు యువకులు. పోలీసుల కథనం ప్రకారం.. మార్కాపురం మండలం రాజుపాలెం గ్రామానికి బంధువుల నిర్ఛయతాంబులం వేడుకకు వెళ్లి వస్తుండగా ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో అంబాపురం గ్రామానికి చెందిన పెరికె వినోద్(20), జమ్ములముడి వీరేంద్ర(21), సలకనూతలకు చెందిన ఇండ్ల నాని(19)లు అక్కడికక్కడే మృతి చెందారు. వేకువజామున సంఘటన స్థలానికి చేరుకున్న ఆయా గ్రామాల ప్రజలు, మృతువుల బంధువులు రోడ్డుపై బైఠాయించి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని జాతీయ రహదారిని దిగ్బంధించారు. ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం 1:40 గంటల వరకు జాతీయ రహదారిపై బైఠాయించారు. దీంతో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచాయి. ఆర్‌టిసి వారు గత్యంతరం లేక కొన్ని బస్సులను దారి మళ్లించారు. మరికొన్నింటిని వెనుకకు పంపారు. సుమారు 7గంటలపాటు మృతుల కుటుంబ సభ్యులు, ప్రజాసంఘాలు, దళిత సంఘాల నాయకులు రోడ్డుపై బైఠాయించి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. శాఖల మధ్య సమన్వయ లోపంతో ఇంత జాప్యం జరిగిందని విమర్శించారు. మధ్యాహ్నం 1:30 గంటల సమయంలో మార్కాపురం సబ్‌కలెక్టర్ సేతుమాధవ్ సంఘటన స్థలానికి చేరుకొని మృతుల కుటుంబాలను, ప్రజాసంఘాల నాయకులను సముదాయించి, వారిని శాంతింపజేసి ధర్నాను విరమింపజేశారు. దీంతో ట్రాఫిక్ క్లియర్ చేసి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. దర్శి డిఎస్పీ అశోక్‌వర్ధన్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. ట్రైనీ ఐసిఎస్ అంకిత సురాన, కందుకూరు సబ్‌కలెక్టర్ ఎస్ఎస్ సోదిక, ఆర్‌డిఓ, పొదిలి సిఐ రాఘవేంద్ర, మార్కాపురం సిఐ భీమానాయక్, తర్లుపాడు ఎస్ఐ వి సుధాకర్, తర్లుపాడు తహశీల్దార్ హమీద్, మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, ఆమ్‌ఆద్మీ పార్టీ నాయకులు సుదర్శన్, పలువురు ప్రజాప్రతినిధులు, ఎంఆర్‌పిఎస్ నాయకులు సంఘటన స్థలానికి చేరుకొని బాధిత కుటుంబాలను పరామర్శించారు.

రోదిస్తున్న మృతుల బంధువులు

రాస్తారోకో చేస్తున్నవారితో మాట్లాడుతున్న పోలీసులు

బాధిత కుటుంబాలకు రెండెకరాల పొలం

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని మార్కాపురం సబ్‌కలెక్టర్ సేతు మాధవన్ అన్నారు. ఒక్కొక్క కుటుంబానికి రెండెకరాల పొలం ప్రభుత్వం తరపున మంజూరు చేస్తామని బాధితులకు హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరపున రావాల్సిన పరిహారాన్ని త్వరితగతిన అందించేందుకు కృషి చేస్తామన్నారు.

అంబాపురంలో ఆర్తనాదాలు

చేతికొచ్చిన కుమారులు దుర్మరణం పాలవడంతో వారి తల్లిదండ్రులు ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. వారి రోదనలు ఆకాశాన్నంటాయి. అండగా ఉండాల్సిన కుమారులు ఇలా కళ్ల ముందే దుర్మరణం చెందడం జీర్ణించుకోలేకపోతున్నారు. వారి రోదనలు చూపరులను కంటతడి పెట్టించాయి. దీంతో అంబాపురం శోకసముద్రంలో మునిగింది.

బాధితులకు మాజీ ఎమ్మెల్యేలు ఉడుముల, కందుల పరామర్శ

పొదిలి మార్కాపురం 565 జాతీయ రహదారిలో లారీ బైకును ఢీకొని ముగ్గురు యువకులు మృతి చెందిన సంఘటనను తెలుసుకున్న కంభం, మార్కాపురం మాజీ ఎమ్మెల్యేలు ఉడుముల శ్రీనివాసరెడ్డి, కందుల నారాయణరెడ్డి శనివారం ఉదయం సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి గురైన కారణాలను తాడివారిపల్లి ఎస్ఐ వి సుధాకర్‌బాబును అడిగి తెలుసుకున్నారు. అనంతరం మృతదేహాలను పరిశీలించి బాధితులను పరామర్శించారు. కుటుంబాలను ఆదుకుంటామని వారు హామీ ఇచ్చారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మార్కాపురం జిల్లా వైద్యశాలకు తరలించారు. వీరితో పాటు వాగుమడుగు సర్పంచ్ బుదాల జోసెఫ్, కమలాకర్‌రావు, వైసిపి మండల కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, ఎంపిటీసీ కల్లం దిబ్బారెడ్డి, టిడిపి మండల కన్వీనర్ మూరబోయిన బాబురావు, వెలుగొండ మాజీ ఆలయ చైర్మన్ కొండూరు కాశిరెడ్డి, నాయకులు బాషాపతినాయుడు, భయ్యా నాగేశ్వరరావు, బి రత్నం, బరిగె బాలయ్య, కట్టా రమేష్, అబ్రహాం ఉన్నారు.

వైసిపి నేత యాతం క్రాంతి అరెస్టు

- ప్రభుత్వం ఉద్యోగం పేరుతో రూ.లక్షలు వసూలు
- నకిలీ నియామకపత్రంతో మోసపోయిన బాధితుడు
- వాడరేవుకు చెందిన రూబేను పోలీసులకు ఫిర్యాదు
- వివరాలు వెల్లడించిన రూరల్ సిఐ మల్లికార్జునరావు

ప్రజాశక్తి-చీరాల

ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని చీరాల శృంగారపేటకు చెందిన వైసిపి సోషల్ మీడియా ప్రతినిధి యాతం క్రాంతి రూ.లక్షల్లో తన వద్ద వసూలు చేశారని అందిన ఫిర్యాదు మేరకు అతడిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు రూరల్ సిఐ మల్లికార్జునరావు మీడియాకు తెలిపారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. చీరాల మండలం వాడరేవుకు చెందిన మత్స్యకారుడు రూబేన్ అనే వ్యక్తి కుమారుడికి బ్యాక్‌లాగ్ పోస్టు ఇప్పిస్తామని పేరాలకు చెందిన యాతం క్రాంతి అనే వైసిపి సోషల్ మీడియా కార్యకర్త రూబేన్‌తో నమ్మబలికాడు. ఇది నిజమని అనుకుని అతని మాయలోపడిన రూబేన్ సుమారు రూ.4.50 లక్షల వరకు నగదును క్రాంతికి విడతలవారీగా ఇచ్చాడు. అనంతరం ఎంతకీ ఉద్యోగం ఇప్పించకపోవటంతో రూబేన్ క్రాంతిని ప్రశ్నించగా అనంతరం ఉద్యోగ నియామక పత్రాన్ని ఇచ్చాడు. ఇది నకిలీపత్రం అని తెలుసుకున్న రూబేన్ ఏప్రిల్ 26వ తేదీన రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా శనివారం యాతం క్రాంతిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచినట్లు సీఐ చెప్పారు. ఇదిలా ఉండగా క్రాంతి బాధితులు మండలంలో అనేకమంది ఉన్నట్లు తెలిసింది. అయితే ఫిర్యాదు చేసేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో బాధితుల వివరాలను పోలీసులు సేకరిస్తున్నట్లు సమాచారం.

వార్డు మెంబర్‌గా సుబ్బులు

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

బాపట్ల మండలం జిల్లెళ్లమూడి గ్రామ పంచాయతీలో ఆరో వార్డు అభ్యర్థిగా వైసిపి బలపరిచిన మీనుగుల సుబ్బులు 10 ఓట్ల మెజార్టీతో గెలుపొందారని అధికారులు వెల్లడించారు. శనివారం గ్రామంలోని పాఠశాలలో జరిగిన ఎన్నికల్లో మొత్తం 99 ఓట్లలో 97 ఓట్లు పోలయ్యాయని తెలిపారు. 98.97 ఓటింగ్ శాతం నమోదు అయిందని అన్నారు. ఈ సందర్భంగా విజేతలకు పలువురు నాయకులు అభినందనలు తెలియజేశారు.

అవార్డు అందజేస్తున్న అధికారులు

ఉత్తమ సేవా కేంద్రానికి అవార్డు

ప్రజాశక్తి-శింగరాయకొండ

2022-23 సంవత్సరానికి భారతీయ స్టేట్ బ్యాంకు ప్రాంతీయ వ్యాపార కార్యాలయం కందుకూరు వారు శింగరాయకొండ మండలం శానంపూడి గ్రామానికి చెందిన పంతగాని వెంకటేశ్వర్లు నిర్వహిస్తున్న సిఎస్‌పిని స్టేట్‌బ్యాంక్ ఉత్తమ వినియోగదారుల సేవా కేంద్రంగా ఎంపిక చేసి శనివారం కందుకూరు స్టేట్‌బ్యాంకు ప్రాంతీయ వ్యాపార కార్యాలయంలో రీజనల్ మేనేజర్ సూర్య ప్రకాష్, ఎఫ్ఐ మేనేజర్ సురేష్ చేతుల మీదుగా మెమొంటో ప్రదానం చేశారు. పంతగాని వెంకటేశ్వర్లు సామాజిక స్పృహతో తన పరిసర ప్రాంతాలలో అనారోగ్యానికి గురై బ్యాంకుకు రాలేని స్థితిలో ఉన్న వారికి బ్యాంకు ఖాతాలు ఇవ్వటం, బ్యాంకు ఖాతాల పట్ల అవగాహన లేకుండా ఉండి ప్రభుత్వ పథకాలకు దూరం అవుతున్న గిరిజనులకు బ్యాంకు ఖాతాల పట్ల అవగాహన కల్పించి స్టేట్ బ్యాంకులో ఖాతాలు ఇప్పించడం, అతి తక్కువ ప్రీమియంతో కేంద్రం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన లాంటి సామాజిక భద్రతా పథకాలను ప్రజల్లోకి

ఓట్ల గల్లంతుకు ప్రయత్నాలు

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎన్నికల సంఘం ఓటర్ల సంక్షిప్త సవరణ జాబితాపై సర్వే చేపట్టింది. ఇందుకోసం బూత్‌ల వారీగా బిఎల్‌ఒలను నియమించారు. గత నెల 21న చేపట్టిన ఈ సర్వే ఈ నెల 21కి ముగియనుంది. ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో సర్వే ముగింపు దశకు వచ్చింది. అయితే అధికార పార్టీ నేతలు ఓటర్ల సర్వే కార్యక్రమాన్ని తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. తమ ప్రత్యర్థులకు చెందిన ఓట్లను గల్లంతుచేసే ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ముఖ్యంగా పర్చూరు నియోజకవర్గంలో ఆన్‌లైన్లో ఫారం-7 ద్వారా అక్రమంగా వ్యక్తుల ప్రమేయం లేకుండా వారి పేర్లను తొలగించే కుట్ర జరుగుతోందని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కేంద్ర ఎన్నికల సంఘానికి ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు. పర్చూరులో అర్హులైన సుమారు 7 వేల ఓట్లు తొలగింపునకు ఫారం-7 దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్లై చేశారు. ఈ మేరకు పూర్తి ఆధారాలతో అధికార పార్టీ అవకతవకలకు పాల్పడిన తీరును ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లారు.

బాపట్ల జిల్లాలోని వైసీపీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ సమన్వయకర్తలు, ఎంపి, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ పరిశీలకులు, నాయకులతో ఆ పార్టీ దక్షిణ కోస్తా రీజినల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి బుధ, గురువారాల్లో రెండు రోజుల పాటు భేటీ అయ్యారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మొదటి సారిగా బాపట్ల జిల్లా నాయకులతో ఆయన సమావేశాలు నిర్వహించారు. జిల్లా మంత్రి మేరుగు నాగార్జున, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, బాపట్ల ఎంపీ నందిగం సురేష్, ఎమ్మెల్యేలు కరణం బలరామకృష్ణమూర్తి, కోన రఘుపతి, పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జులు కరణం వెంకటేష్, ఆమంచి కృష్ణమోహన్, బాచిన కృష్ణచైతన్యలతో విజయసాయిరెడ్డి విడివిడిగా సమావేశమయ్యారు. వారి నుంచి నియోజకవర్గాల వారీగా పార్టీ పరిస్థితులు, పార్టీ అనుబంధ విభాగాల కమిటీ నియమాకాల గురించి అడిగి తెలుసుకున్నారు. నియోజక వర్గస్థాయిలో ద్వితీయ, తృతీయ స్థాయి నాయకుల మధ్య సమన్వయం తదితర అంశాల గురించి ఆరా తీశారు. చీరాల నియోజకవర్గంలో పర్చూరు ఇన్‌ఛార్జిగా ఉన్న ఆమంచి కృష్ణమోహన్ జోక్యం గురించి, రామన్నపేట వార్డు ఎన్నికల సందర్భంగా చోటు చేసుకున్న ఘర్షణలు, ఈ సందర్భంగా ఆమంచి కమ్మ సామాజిక వర్గం వారిపై చేసిన వ్యాఖ్యలు తదితర అంశాలపైనే చీరాల, పర్చూరు నియోజకవర్గాల సమీక్షల్లో చర్చ జరిగింది. ఎవరి పరిధిలో వారు పని చేసుకోవాలని, వేరే నియోజకవర్గాల్లో జోక్యం వద్దని విజయసాయిరెడ్డి పార్టీ ఇన్‌ఛార్జులకు స్పష్టం చేశారు.

అధికారం అండగా ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో యథేచ్ఛగా ఇసుక అక్రమ తరలింపులు జరుగుతున్నాయి. ఎక్కడా ఇసుక తరలింపునకు అనుమతులు లేవని కోర్టులు కూడా స్పష్టం చేస్తున్నప్పటికీ అధికార పార్టీ నేతల కనుసన్నల్లో ఇసుక తరలింపు జరుగుతూనే ఉంది. ప్రజాసంఘాల నేతలు, ప్రతిపక్ష నేతలు సదరు వాహనాలను పట్టుకున్నప్పటికీ అధికారులు వాటిని వదిలి వేస్తున్నారు. చినగంజాం మండలంలో వ్యవసాయ సాగుకు ఉపయోగపడే భూములను అక్రమార్కులు తమ స్వార్థానికి ఇసుక పేరుతో లూటీ చేస్తున్న ప్రయత్నాలను ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు ఇటీవల అడ్డుకున్నారు. చిన్నగంజాం పరిధిలో కొంతమంది అక్రమార్కులు సదరు భూములను కాజేసే దురుద్దేశంతో దొంగ పట్టాలతో ఆ భూముల్లో ఇసుకను యథేచ్ఛగా అక్రమంగా తరలింపులు చేపట్టారు. సర్వే నెంబర్ 828లో అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు లారీలను, ప్రొక్లైన్‌ను, ఒక బోలెరో వాహనాన్ని అడ్డుకున్నారు. అయితే అధికారులు మాత్రం ప్రభుత్వ భూముల్లో అనుమతులు లేకుండా ఇసుక అక్రమ తవ్వకాలు జరుపుతున్న పలు వాహనాలను ఆందోళనకారులు అంతా ఇళ్లకు వెళ్లిపోయాక గుట్టుచప్పుడు కాకుండా పంపించారు. గుండ్లకమ్మ లోనూ, బాపట్ల మండలం లోనూ యథేచ్ఛగా అక్రమ ఇసుక తరలింపు జరుగుతోంది.

రెండు జిల్లాలలోని పలు ప్రాంతాల నుంచి టిప్పర్ల ద్వారా ఇసుక అక్రమ తరలింపులు జరుగుతున్న సందర్భాల్లో తరచుగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇసుకతో రాత్రి సమయాల్లో అతి వేగంగా వెళుతున్న వాహనాలు ద్విచక్ర వాహనాలను ఢీకొంటున్న నేపథ్యంలో పలు ప్రాంతాల్లో మరణాలు సంభవిస్తున్నాయి. టిప్పర్ల వేగానికి కళ్లెం వేసే పరిస్థితులు లేకపోవడంతో పలువురు మరణిస్తున్నారు, క్షతగాత్రులవుతున్నారు. తర్లుపాడు మండలం కలుజువ్వలపాడు వద్ద రాత్రి సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు మరణించారు. బాపట్ల ప్రాంతంలో కూడా ఇటీవల ఇసుక లారీల రూపంలో పలు రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి.

తరాలు మారుతున్నా అంతరాలు మారడం లేదు. ప్రకాశం జిల్లా దర్శి మండలం బొట్లపాలెం గ్రామంలో ఎస్సీ యువకుడితో పెళ్లిని జీర్ణించుకోలేక అమ్మాయి భార్గవి తల్లిదండ్రులు మరికొందరితో కలిసి కులాంతర వివాహం చేసుకున్న కుటుంబంపై దాడి చేశారు. దళిత యువకుడి తల్లి జక్కుల అనురాధ, అక్క కామసూరి మౌనికలపై గొడ్డళ్లు, కర్రలతో దాడి చేశారు. ఇంటిలో తలదాచుకున్న వారిని సైతం తలుపు పగులగొట్టి ఇంట్లోకి వెళ్లి కొట్టారు. కులాంతర వివాహం నేపథ్యంలో జరిగిన ఈ ఘటనపై కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) నేతలు ఖండించారు. రాష్ట్ర కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి నేతృత్వంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. నేటి కాలంలో కూడా ఇలా అమానవీయంగా దాడులు జరపడాన్ని తప్పుపట్టారు.

ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయి రెండు నెలలు గడుస్తున్నా పంటల సాగుకు పరిపడా వర్షాలు లేక, పంట కాలువల్లో సాగు నీరు రాక రైతులు ఇక్కట్లు పడుతున్నారు. సాగర్ కాలువ, కొమ్మమూరు కాలువల్లో నీటి ప్రవాహం సక్రమంగా లేక మాగాణి భూములకు సరిపడా నీరు విడుదల కాక రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

– ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సొంతింటి కలను సాకారం చేస్తున్న ప్రభుత్వం

• జగనన్న కాలనీలను పరిశీలించిన కలెక్టర్ రంజిత్‌బాషా, ఎమ్మెల్యే బలరాం • ఆగష్టు 30న ప్రారంభానికి ఏర్పాట్లు

ప్రజాశక్తి - వేటపాలెం

పేదల సొంతింటి కల నెరవేర్చి శాశ్వత గూడు కల్పించేందుకు ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని కలెక్టరు పి రంజిత్ బాషా అన్నారు. మండలంలోని పందిళ్లపల్లి, చల్లారెడ్డిపాలెం, కొణిజేటి నగర్-2ను గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న జగనన్న కాలనీలను ఆయన శనివారం పరిశీలించారు. చీరాల ఎంఎల్ఏ కరణం బలరామ కృష్ణమూర్తితో కలిసి రూ.13లక్షల రుణాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఉపాధిహామి నిధులతో కాలనీలో నిర్మిస్తున్న ఇంకుడు గుంతలు, లబ్ధిదారులు నిర్మించుకుంటున్న గృహాలను పరిశీలించారు. లబ్ధిదారులతో స్వయంగా మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థికసహాయం, రుణాల పంపిణీ, సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈనెల 30న జగనన్న కాలనీలను ప్రారంభిస్తున్నారని చెప్పారు. అదే స్ఫూర్తితో ప్రతిజిల్లాలో ఒక కాలనీని ప్రారంభానికి సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. మన జిల్లాలో కొణిజేటి నగర్-2 కాలనీని ప్రారంభించనున్నట్లు తెలిపారు. 303మందికి నివేశన స్థలాలు పంపిణీ చేయగా

రుణాల చెక్కు అందజేస్తున్న కలెక్టర్, ఎంఎల్ఏ

283మందికి పక్కా గృహాలు మంజూరయ్యాయని అన్నారు. ప్రస్తుతం 270 గృహాలు నిర్మిస్తుండగా 203గృహాలు తుది దశకు చేరుకున్నాయ.ఇ అన్నారు. మరో 10రోజుల్లో పూర్తికానున్నాయని తెలిపారు. ఈనెల 30న కాలనీలోని అన్ని గృహ ప్రవేశానికి లబ్ధిదారులు సిద్ధంగా ఉండాలని అన్నారు. మురుగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి కాలనీలో 203ఇంకుడు గుంతలు నిర్మిస్తున్నామని చెప్పారు. ఇంటి నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసుకునేందుకు అదనపు రుణాలు ఇప్పటివరకు రూ.1.20కోట్లు ఇచ్చామన్నారు. ప్రస్తుతం రూ.5లక్షలతో ఇంటింటికి కుళాయి కనెక్షన్ ఇస్తున్నామని అన్నారు. శాశ్వత నీటి సదుపాయానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని అన్నారు. రూ.38.25లక్షలతో రహదారులు మంజూరయ్యాయని తెలిపారు. వారంలో పనులు మొదలవుతాయన్నారు. అన్ని గృహాలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంఎల్ఏ కరణం బలరామకృష్ణ మూర్తి మాట్లాడుతూ సుందరంగా నిర్మించుకోవడానికి అవసరమైన నగదు, నిర్మాణ సామగ్రిని ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీరాల ఆర్‌డిఒ పి సరోజిని, గృహనిర్మాణ శాఖ పిడి ప్రసాద్, డిఆర్‌డిఏ పిడి బి అర్జునరావు, డ్వామా పిడి వై శంకర్ నాయక్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ బెనహర్, పిఆర్ ఎస్ఇ హరేరామకృష్ణ, సాంఘిక సంక్షేమ శాఖ డిడి, మండల ప్రత్యేక అధికారి జె రాజాదేబోరా, పంచాయతీరాజ్ డిఈ స్వర్ణ శేషయ్య, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ పి రామ్ కుమార్, తహసీల్దార్ యు అశోక్ వర్ధన్, ఎంపీడీవో కె నేతాజీ, ఏపీఎం బి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఖరీఫ్ సాగుకు అందుబాటులో కాంప్లెక్స్ ఎరువులు

ప్రజాశక్తి - నగరం

మండలంలోని రైతు భరోసా కేంద్రాలలో యూరియా, కాంప్లెక్స్, డిఎపి ఎరువులు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయాధికారులు తెలిపారు. రైతులు తమ పొలానికి కావాల్సిన ఎరువులు తీసుకోవచ్చని తెలిపారు. ఎరువుల నిల్వలను మార్టూరు ఎఒ కెవి శ్రీనివాసరావు, పర్చూరు ఎఒ మోహనరావు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎఒ వేమూరి రమేష్‌బాబు మాట్లాడారు. ఖరీఫ్ సాగు మొదలైనందున రైతులు సాగు చేసిన పంటను రైతుభరోసా

ఎరువుల స్టాకు పరిశీలిస్తున్న అధికారులు

కేంద్రం వద్దకు వెళ్ళి నమోదు చేసుకోవాలని కోరారు. దీనివలన పంటనష్టం, ఇన్సూరెన్స్, పంట అమ్ముకోవడానికి, సున్నవడ్డీ, పంట రుణాలు పొందడానికి ఉపయోగపడుతుందని అన్నారు. అర్హులైన రైతులకు పిఎం కిసాన్ నగదు జమ కావాలంటే సచివాలయం, మీ సేవ, కామన్ సర్వీస్ సెంటర్‌లో పొలం పాస్ బుక్, ఆధార్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాపీలు, ఆధార్ లింక్ అయిన మొబైల్ నెంబర్ తీసుకుని వెళ్ళి ఇకెవైసి తప్పనిసరి నరిగా చేయించుకోవాలని తెలిపారు. పురుగు మందులు, ఎరువుల వ్యాపారులు ఎంఆర్పి కన్నా ఎక్కువ అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేపల్లె డివిజన్ హబ్ మేనేజర్ వి బుష్, ఎఇఒ కె నాగ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దోమల నిర్మూలనకు చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు (వేమూరు)

దోమల నిర్మూలనపై అవగాహన కలిగి ఉండాలని వేమూరు వైద్యశాల సూపరింటెం డెంట్ డాక్టర్ డివికె హరిణి సూచించారు. ప్రపంచ దోమల నిర్మూలన దినోత్సవం ఆదివారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం వైద్య సిబ్బందితో అవగాహన ర్యాలీ, ప్రతిజ్ఞ చేశారు. డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని, ఫతిమున్నీసా, రవళి, శ్రీనివాసరావు, మురళీ కృష్ణ, విన్నీ దయానా, రాధిక, సునీత, అనిల్, సుశాంత్, ఉమా మహేశ్వరి, హెడ్ నర్స్ పద్మావతి, లాబ్ టెక్నీషియన్లు రమణ కుమార్, అక్షయ్ దేవ్ కుమార్, నాగ శ్రీ, సలోమాన్ ఉన్నారు.

బల్లికురవ రూరల్ : పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే సీజనల్ వ్యాధులనుండి రక్షణ పొందవచ్చని డాక్టర్ రమీజ్ అహ్మద్, డాక్టర్ భారతీ అన్నారు. ర్యాలీలో సూపర్వైజర్లు శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, ఏఎన్ఎంలు అపర్ణ, అనుష పాల్గొన్నారు.

వైసిపి పాలనలో మైనారిటీలకు అన్యాయం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఎన్నికల ముందు మాట తప్పం, మడం తిప్పం అన్న సిఎం వైఎస్ జగన్ మోహనరెడ్డి ముస్లింలను ఆదుకునేందుకు ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు చేస్తామన్న వాగ్దానాన్ని విస్మరించారని వేమూరు నియోజకవర్గ ముస్లిం మైనారిటీ సెల్ టిడిపి అధ్యక్షులు సయ్యద్ సిరాజుద్దీన్ ఆరోపించారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నెల్లూరు జిల్లా హసనపురం, విశాఖ జిల్లాల్లో ముస్లింలతో జరిపిన ఆత్మీయ సమావేశంలో ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి ముస్లింలను మోసం చేశారని ఆరోపించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు టి సాయిబాబా, కనపర్తి సుందరా రావు, మల్లిఖార్జునరావు, వెంకటేశ్వరరావు, యర్ర జయసిలరావు, కరణ శ్రీనివాసరావు, ఇంతియాజ్, హసన్ బేగ్ కలాం ఉన్నారు.

ఎన్నికల కమిషన్‌కు టీడీపీ ఫిర్యాదు

రేపల్లె : నగరం మండలం చినమట్లపూడి ఎన్నికల నేపథ్యంలో పోలీసులు, పంచాయతీ సిబ్బంది ప్రవర్తన పట్ల టీడీపీ నేతలు ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేశారు. నామినేషన్ దగ్గర నుండి రేపల్లె రూరల్ సిఐ శివశంకర్ నగరం ఎస్ఐ రామకృష్ణ తమ అభ్యర్ధిని భయభ్రాంతులకు గురిచేశారని ఆరోపించారు. ఆగస్ట్ 18న యానిమేటర్లు మాలిన్, బి జోస్న, ఫీల్డ్ అసిస్టెంట్ తిరుపతమ్మ, వాలంటీరు యష్మిన్, అంగన్వాడీ ఆయా ఫర్విన్ బహిరంగంగా డబ్బులు పంచారని తెలిపారు. శనివారం ఎన్నికలు జరుగు తుండగా 230 ఓట్లు పోలైన తరువాత ఓటమి భయంతో నిజాంపట్నం మాజీ జెడ్పీటీసీ ప్రసాద వాసుదేవరావు చిన్నమట్లపూడి సర్పంచ్ అనుచరులతో బూతులోకి వచ్చి టీడీపీ ఏజెంట్ అబ్దుల్ మునాఫ్‌ను సిఐ శివశంకర్ సహకారంతో బయటకు పంపి రిగ్గింగ్‌కు పాల్పడ్డారని అన్నారు.

భట్టిప్రోలు : జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు పంచాయతీ ఉప ఎన్నిక తీర్పే నిదర్శనమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి టి సాయిబాబా అన్నారు. ఉప ఎన్నికలలో అత్యధిక స్థానాలు టిడిపి కైవసం చేసుకోవడం శుభ పరిణామమని అన్నారు. సమావేశంలో టిడిపి నాయకులు కుక్కల వెంకటేశ్వరరావు, మల్లిఖార్జునరావు, ఇంతియాజ్, కళాధర్, బసవన్నయ్య ఉన్నారు.

తప్పిపోయిన వ్యక్తి అప్పగింత

కారంచేడు : పశ్చిమ గోదావరి జిల్లా అన్నదేవరపేటకు చెందిన ఒక వ్యక్తి మతిస్థిమితం లేక కారంచేడు మండలం కుంకలమర్రులో తిరుగుతుండగా స్థానికులు అనుమానించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో శుక్రవారం రాత్రి పోలీసులు అతనిని అదుపులోకి తీసుకున్నారు. కారంచేడు ఎస్ఐ జి శ్రీనివాసరావు అతనివద్ద వివరాలు తెలుసుకుని వెస్ట్ గోదావరి జిల్లా వాడపల్లి పోలీస్ స్టేషన్ ద్వారా అతని కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చామని తెలిపారు. సతీష్ తండ్రి వీర్రాజు కారంచేడుకు రావడంతో అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు. గ్రామస్తులకు, పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

వివాహ వేడుకల్లో మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున

వివాహ వేడుకల్లో మంత్రి మేరుగ

కొల్లూరు : స్థానిక కంచర్ల వెంకటేశ్వరరావు (దాసు) కుమారుని వివాహ వేడుకలకు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున హాజరయ్యారు. నూతన వధూ వరులను ఆశీర్వదించారు. కొల్లూరు కాకతీయ కళ్యాణ మండపంలో వివాహ వేడుకలు జరిగాయి. ఈ వేడుకలలో రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డాక్టర్ శ్రీదేవికి జ్ఞాపిక అందేస్తున్న ప్రిన్సిపాల్ వేణుగోపాల్

సెయింట్ ఆన్స్ కాలేజీలో గెస్ట్ లెక్చర్

వేటపాలెం : స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు అడాలసెంట్ హెల్త్ అండ్ వెల్ బీయింగ్ పై గెస్ట్ లెక్చర్ నిర్వహించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. కళాశాల ఉమన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యములో విద్యార్థులను నేటి సమాజంలో వివిధ సమస్యలను, సవాళ్లను ఎదుర్కోటానికి, పురోభివృద్ధి కొరకు తగిన సూచనలు, సలహాలను ఇచ్చారు. కార్యక్రమానికి గైనకాలజిస్టు పి శ్రీదేవి విద్యార్థులకు కౌమార దశలో స్త్రీలు ఆరోగ్యపరంగా, సమాజంలో ఎదుర్కొనే సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎం వేణు గోపాలరావు, ఉమన్ ఎంపవర్ మెంట్ సెల్ కన్వినర్ ఆర్ యన్ది, ధనలక్ష్మి, హెచ్ఓడీలు పాల్గొన్నారు.

ఈ క్రాప్ నమోదు పరిశీలన

వేటపాలెం : పాపాయిపాలెంలో ఈ క్రాఫ్ నమోదును ఎఒ ఐ కాశీ విశ్వనాథం శనివారం పరిశీలించారు. రైతులు సాగు చేసిన పంట రకములు, నీటి లభ్యత విషయాలను క్రాప్ బుకింగ్ చేయించుకోలని కోరారు. వీఆర్వో ద్వారా కౌలు రైతులు సీసీ కార్డులను పొంది పంట నమోదు చేసుకోవాలని సూచించారు. మండలంలో 19రైతు భరోసా కేంద్రాల ద్వారా 1830మంది రైతులకు 4705 ఎకరాల పంటను ఈ క్రాప్ బుకింగ్ చేసినట్లు తెలిపారు. ధనుర్వాతం, పోలియో చుక్కల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ పింజల వినయ్ కుమార్, దుగ్గి శివనాగబాబు, ఏఎన్ఎం అలివేలు మంగమ్మ పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

వేటపాలెం : గీతిక గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని నీలకంఠపురంలో ఉన్న వృద్ధాశ్రమంలోని వృద్ధులకి ఎంజీసి కాలనీకి చెందిన వంగిపురపు మురళీ కార్తీక్ జన్మదినం సందర్భంగా శనివారం అన్నదానం చేశారు. 25 కేజీల బియ్యాన్ని వృద్ధాశ్రమానికి అందజేశారు. పుట్టిన రోజును పెద్దల సమక్షంలో జరుపుకోవడం అభినంద నీయమని వృద్ధాశ్రమ వ్యవస్థాపకులు సత్రం మల్లేశ్వరరావు అన్నారు. జన్మదిన వేడుకలకు వృధా ఖర్చులు పెట్టకుండా నిరాశ్రయులైన వారికి తమ వంతు సాయం చేయడం ఆదర్శంగా ఉందని గీతిక గ్రేస్ ఫౌండేషన్ చైర్మన్ శుభకిరణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో జి విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలకు సన్మానం

బల్లికురవ రూరల్ : స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా బాపట్ల కలెక్టర్ రంజిత్‌బాషా చేతల మీదుగా ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులు అందుకున్న అధికారులను శనివారం తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. అవార్డులు పొందిన ఉత్తమ ఉద్యోగులైన ఏఎస్ఓ అమర్నాథ్, మల్లాయపాలెం వీఆర్వో రత్నరాజు, ఎస్ఎల్ గుడిపాడు సర్వే షేక్ ఇమ్రాన్ లను మండల తాసిల్దార్ రవిబాబు, డిప్యూటీ తాసిల్దార్ రవికుమార్, వీఆర్వోలు, విలేజ్ సర్వేర్లు ఘనంగా సన్మానించారు. ఉత్తమ సేవలందించిన సిబ్బందిని అభినందించారు.

గృహప్రవేశ పూజల్లో ఎంఎల్ఏ బలరాం

గృహ ప్రవేశ కార్యక్రమంలో కరణం

వేటపాలెం : స్థానిక వైసిపి నాయకులు జిడుగు మస్తానరావు సోదరుడి నూతన గృహ ప్రవేశానికి ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి శనివారం హాజరయ్యారు.శ్రీ సత్యనారాయణ స్వామి పూజలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిడుగు మస్తానరావు సోదరులు నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ బట్ట లీలానంద ప్రసాద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్జి నిషాదానాజ్

చదివితే ఉత్తమ ఫలితాలు

చీరాల : విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి నిషాదా నాజ్ పేర్కొన్నారు. నీలం జేమ్స్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో శనివారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. విద్యార్థులు గుడ్‌టచ్, బ్యాడ్ టచ్ గురించి తెలుసు కోవాలని అన్నారు. ఫోక్సో యాక్ట్ గురించి తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎన్ శామ్యూల్ మోజెస్, హెచ్ఎం ఆర్‌వి రమణ, సీనియర్ న్యాయ వాదులు టి శారధ, టి శకుంతల, పీవీల్వీ ఎస్సీ మతిన్ పాల్గొన్నారు.

బాలాజీకి తృతీయ బహుమతి

వేటపాలెం : ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఒంగోలు కళానిలయంలో జరిగిన రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ పోటీలలో వేటపాలెం స్టార్ స్టూడియో ఫోటోగ్రాఫర్ గాత్రం బాలాజీ మోహన్ కృష్ణకు తృతీయ బహుమతి వచ్చింది. ఒంగోలు అంబేద్కర్ భవన్‌లో ప్రకాశం కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్‌పి మల్లికా గార్గ్ చేతులమీదుగా బహుమతి అందుకున్నారు. బాలాజిని బంధు, మిత్రులు అభినందించారు.

పాకల సర్పంచి టిడిపి కైవసం

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం పాకల గ్రామపంచాయతీ సర్పంచి ఉపఎన్నికల్లో టిడిపి బలపరిచిన అభ్యర్థి సైకం చంద్రశేఖర్ వైసిపి అభ్యర్థి కుర్రు ప్రసన్నకుమార్‌పై 249 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. పాకల సర్పంచి ఉపఎన్నికలు శనివారం నిర్వహించారు. ఐదుగురు అభ్యర్థులు బరిలో ఉన్నప్పటికీ టిడిపి అభ్యర్థి సైకం చంద్రశేఖర్ వైసిపి అభ్యర్థి కుర్రు ప్రసన్నకుమార్ మధ్య ప్రధాన పోటీ నెలకొంది. వైసిపి అభ్యర్థి తరపున కొండేపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు గత రెండు రోజులుగా పాకలోనే మఖం వేసి వైసిపి అభ్యర్థి గెలుపు కోసం తీవ్రంగా శ్రమించారు. టిడిపి అభ్యర్థి సైకం చంద్రశేఖర్ గెలుపుకోసం టిడిపి నాయకులు కృషి చేశారు. కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పాకలలో ప్రచారం నిర్వహించకుండా టిడిపి అభ్యర్థి విజయం సాధించడంతో టిడిపి నాయకులు సంబరాలు చేసు కుంటున్నారు. పాకల గ్రామపంచాయతీలో మొత్తం 7,741 ఓట్లు గానూ 5,179 ఓట్లు పోలయ్యాయి. టిడిపి అభ్యర్థి సైకం చంద్రశేఖర్‌కు 2,572 ఓట్లు వైసిపి అభ్యర్థి కుర్రు ప్రసన్నకుమార్ కు 2, 323 ఓట్లు వచ్చాయి. వైసిపికి కంచుకోటగా ఉన్న పాకల గ్రామంలో టిడిపి అభ్యర్థి విజయం సాధించడంతో పార్టీ శ్రేణుల సంబరాలు చేసుకున్నారు.

పోలింగ్ కేంద్రం వద్ద పర్యవేక్షిస్తున్న డిఎస్‌పి నారాయణస్వామిరెడ్డి

భారీ పోలీసు బందోబస్తు

పాకల సర్పంచి ఉపఎన్నికలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకూ ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అంవాఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. గ్రామంలోని మూడు వైపుల దారులను మూసి వేశారు. బయట వ్యక్తులను గ్రామంలోకి అనుమతించకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. ఒంగోలు డిఎస్‌పి వి.నారాయణ స్వామిరెడ్డి పర్యవేక్షణలో ఎలాంటి అవాంఛనీయ ఘటన జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. సిఐలు దాచేపల్లి రంగనాథ్, పి.భక్తువత్సలరెడ్డి, ఎస్‌ఐ టి.శ్రీరాం ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

గిరిజనులకు వైద్యపరీక్షలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మండల పరిధిలోని నల్లమల అటవీ ప్రాంతంలోనున్న బిళ్లగొంది, గౌతమబుద్ధుని కాలనీ, పోతురాజుపెంట గిరిజన గూడేల్లో వెంకటాద్రిపాలెం ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ వి.కోటా నాయక్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను గిరిజనులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రమణమ్మ, శ్రావణి, లక్ష్మీదేవి, నలగాటి వెంకట్రామయ్య నాయుడు, అంకమ్మ, పోలమ్మ పాల్గొన్నారు.

ప్రకాశం జిల్లా పంచాయతీ ఎన్నికల ఫలితాలు

సర్పంచి స్థానాలు-1

మండలం	పంచాయతీ	విజేత	ప్రత్యర్థి	మెజారిటీ
శింగరాయకొండ	పాకల	సైకం చంద్రశేఖర్ (టిడిపి)	కె.ప్రసన్నకుమార్ (వైసిపి)	247

వార్డు స్థానాలు- 15

మండలం	వార్డు	విజేత	ప్రత్యర్థి	మెజారిటీ
బేస్తవారిపేట	ఖాజీపురం 3వ వార్డు	వి.బాలస్వామి (వైసిపి)	వి.జీవన్ (టిడిపి)	111
టంగుటూరు	పొందూరు 1వ వార్డు	పిడికిటి శ్రీనాథ్ (టిడిపి)	సిహెచ్.శ్రీనివాసులు (టిడిపి రెబల్)	68
వెలిగండ్ల	పందువ 4వ వార్డు	కె.మరియమ్మ (వైసిపి)	కె.జోసఫ్ (టిడిపి)	1
సిఎస్‌పురం	చెన్నపునాయునిపల్లి 6వ వార్డు	వై.వెంకటనాగరాజు (టిడిపి)	షేక్ గౌస్ (వైసిపి)	4
పిసిపల్లి	గుంటుపల్లి 3వ వార్డు	వి.చిన్నమ్మ (టిడిపి)	టి.నళిని (వైసిపి)	22
పెద్దారవీడు	కలనూతల 6వ వార్డు	బి.శ్రీనివాసులు (వైసిపి)	పి.కాశయ్య (టిడిపి)	68
పొన్నలూరు	ముప్పాళ్ల 8వ వార్డు	పి.మాల్యాద్రి (టిడిపి)	ఎం.శ్రీనివాసులు (వైసిపి)	50
చీమకుర్తి	మంచికలపాడు 1వ వార్డు	బి.బాదర్ సింగ్ (టిడిపి)	సిహెచ్.వెంకటేశ్వర్లు (వైసిపి)	28
రాచర్ల	రాచర్ల 6వవార్డు	షేక్ హజరాబీ (వైసిపి)	అనీరున్నీసా (టిడిపి)	13
కనిగిరి	గురవాజీపేట 2వవార్డు	ఆర్.సుశీల (టిడిపి)	ఆర్.లక్ష్మమ్మ (వైసిపి)	27
కొత్తపట్నం	అల్లూరు 4వ వార్డు	ఎం.కిరణ్ (టిడిపి)	బి.వేణు (వైసిపి)	3
పొదిలి	కొండాయపాలెం 3వ వార్డు	జె.నాగమ్మ (వైసిపి)	జె.రాధ (టిడిపి)	11
ముండ్లమూరు	పసుపుగల్లు 10వ వార్డు	పి.మౌనిక (వైసిపి)	ఎస్.విజయలక్ష్మి (వైసిపి రెబల్)	61
శింగరాయకొండ	శింగరాయకొండ 16వ వార్డు	షేక్ షబీరా (వైసిపి)	షేక్ షకీలా (జనసేన)	261
శింగరాయకొండ	మూలగుంటపాడు 10వ వార్డు	ఎ.శ్రీనివాసరావు (టిడిపి)	సయ్యద్ అల్తాఫ్ (వైసిపి)	63

'వార్డు' విజేతలు వీరే..

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

మండల పరిధిలోని చెన్నపనాయునిపల్లి 6వ వార్డు మెంబరుగా టిడిపి బలపరిచిన యనమల వెంకట నాగరాజు విజయం సాధించారు. మొత్తం ఐదు మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. యనమల వెంకట నాగరాజు, వైసిపి అభ్యర్థి షేక్ గౌస్‌పై 4 ఓట్ల మెజార్టీతో గెలుపొందాడు. ఎంపిడిఒ ఈశ్వరమ్మ, తహశీల్దారు షేక్ నాగుల్ మీరా పోలింగ్ సరళిని పరవ్యేక్షించారు. పామూరు సిఐ శ్రీనివాస రావు, ఎస్‌ఐ పి.అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

మంచికలపాడులో

ప్రజాశక్తి -చీమకుర్తి

మండల పరిధిలోని మంచికలపాడు పంచా యతీ 1వార్డుకు నిర్వహించిన ఉప ఎన్నికలో టిడిపి బలపరిచిన అభ్యర్థి బాదర్‌సింగ్ 28 ఓట్ల తేడాతో వైసిపి అభ్యర్థిపై విజయం సాధించాడు. ఈ సందర్భంగా బాదర్‌సింగ్‌ను సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే బిఎన్. విజయకుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు గొట్టిపాటి రాఘవరావు, కార్యదర్శి వేల్పుల శ్రీను, పట్టణ అధ్యక్షుడు గొల్లపూడి సుబ్బారావు,రాష్ట్ర ఎస్‌సి సెల్ కార్యదర్శి అత్యాల యేసుబు, సీనియర్ నాయకులు పొన్నపల్లి శ్రీను, చలువాది శ్రీను, పి.వెంకటరావు, పండు, రంపతోటి అంకారావు, కోటయ్య పాల్గొన్నారు.

డిక్లరేషన్ పత్రం అందుకుంటున్న కిరణ్

అల్లూరులో ..

ప్రజాశక్తి -కొత్తపట్నం

:మండల పరిధిలోని అల్లూరు పంచాయతీ నాల్గవ వార్డు మెంబరుగా టిడిపి బలపరిచిన మేక కిరణ్ మూడు ఓట్ల మెజార్టీతో గెలుపొందాడు. మొత్తం 356 ఓట్లకు గానూ 305 పోలైలయ్యాయి. వాటిలో టిడిపి బల్పర్చిన అభ్యర్థి మేక కిరణ్ కు 151, వైసిపి బలపర్చిన అభ్యర్థి బెంగుళూరు వేణుకు 148 ఓట్లు వచ్చాయి. ఐదు ఓట్లు చెల్లలేదు. నోటాకు ఒక ఓటు వచ్చింది. ఎంపిడిఒ సుజాత, ఇఒఆర్‌డి బాల చెన్నయ్య, హౌసింగ్ ఎఇ నాంచారు రెడ్డి ఎన్నికలను పర్యవేక్షించారు.



ఓట్ల తొలగింపులో వైసిపి అక్రమాలు

కేంద్ర ఎన్నికల సంఘానికి ఎమ్మెల్యే ఏలూరి లేఖ • ఫారం 7 దరఖాస్తులపై సాక్ష్యాలతో సహా వెల్లడి

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

వచ్చే ఎన్నికల్లో అడ్డదారుల్లో గెలిచేందుకు వైసిపి అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని పర్చూరు ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు ఆరోపించారు. ఓటర్ల ప్రమేయం లేకుండానే ఓట్లు తొలగించాలని ఆన్‌లైన్‌లో ఫారం-7 దరఖాస్తులు నమోదు చేశారని ఆధారాలతో కేంద్ర ఎన్నికల సంఘానికి ఆయన ఫిర్యాదు చేశారు. తాను పంపిన లేఖను శనివారం మీడియాకు వెల్లడించారు. ఎవ్వరి ప్రమేయం లేకుండా నియోజకవర్గంలో వేల సంఖ్యలో ఓట్ల తొలగింపు దరఖాస్తు చేశారని వివరించారు. అర్హులైన టిడిపి సానుభూతిపరుల ఓట్ల తొలగింపే లక్ష్యంగా భారీ అక్రమాలకు వైసిపి పాల్పడిందని తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలను ఉల్లంఘిస్తూ ఆన్‌లైన్‌లో ఒకే వ్యక్తి పేరుతో వందల సంఖ్యలో దరఖాస్తు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. 7వేల మంది టిడిపి మద్దతుదారుల ఓట్లు తొలగించాలని వైసిపి కుట్ర చేసిందని ఆరోపించారు. బిఎల్ఎలు, ఎన్నికల అధికారుల ద్వారా సమాచారాన్ని సేకరించారని అన్నారు. ఏకపక్షంగా ఓట్ల తొలగింపు కుట్రలను ఆధారాలతో కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వ్యక్తుల ప్రమేయం లేకుండా ఆన్‌లైన్‌లో ఓట్ల తొలగింపునకు చేసుకున్న 7వేలకుపైగా ఫారం 7 దరఖాస్తులపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. ఒకే ఫోన్ నెంబర్‌తో ఒటిపిలు తీసుకుని వందల సంఖ్యలో దరఖాస్తులు చేశారని వివరించారు. ఎన్నికల విధులకు సంబంధం లేని వాలంటీర్ల ద్వారా సమాచారం తీసుకుని టిడిపి మద్దతుదారుల ఓట్లు తొలగింపే లక్ష్యంగా వైసిపి కుట్ర చేసిందని అన్నారు. నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగే విధంగా ఎన్నికల సంఘం నిబంధనలు పటిష్టంగా అమలు చేయాలని కోరారు. 1960 రూల్ 17 ప్రకారం నిర్దేశించిన నమూనాలో రిజిస్ట్రేషన్లు చేయించాలన్నారు. అక్రమ పద్ధతిలో దరఖాస్తు చేసుకున్న 7వేల దరఖాస్తులను తిరస్కరించాలని డిమాండ్ చేశారు. దురుద్దేశంతో చేసిన దరఖాస్తు అభ్యంతరాలను ఈఆర్వో, బిఎల్‌ఓలకు, ఎఈఆర్వోలకు పంపుతున్నారని పేర్కొన్నారు. ఒక వ్యక్తి వందలాది మంది వ్యక్తుల డేటాను సేకరించి, వారి ఓట్ల తొలగింపు కోసం ఫారమ్ 7ను దరఖాస్తు చేయడం కష్టం అని అన్నారు. వందల సంఖ్యలో దరఖాస్తు చేసిన వ్యక్తుల అభ్యంతరాల సాక్ష్యాలను అధికారులకు సమర్పించే వరకు 'మానిప్యులేట్' ఫారమ్-7లపై విచారణ చేపట్టవద్దన్నారు. అభ్యంతరాలపై సాక్ష్యాలతో వచ్చేవరకు నిలుపుదల చేస్తే అక్రమాలకు పాల్పడిన వ్యక్తులు, వారి కుట్రలు ఖచ్చితంగా బహిర్గతం అవుతాయని అన్నారు. ఇటీవల ఓట్ల తొలగింపు కోసం పోలీస్ అధికారులతో కుట్రకు తెరలేపిన ఉదంతంపై ఆధారాలతో కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినట్లు ఆయన వివరించారు.

ఆన్‌లైన్‌లో అక్రమం.. పెద్దఎత్తున ఫారం-7 దరఖాస్తులు టిడిపి సానుభూతిపరుల ఓట్ల తొలగింపే లక్ష్యంగా మొహమ్మద్ రఫీ షేక్ పేరుతో 202, ప్రసన్నబాబు అట్లూరి పేరుతో 116, రవితేజ గర్నెపూడి పేరుతో 291, ప్రసన్నబాబు అట్లూరి పేరుతో 208, రాజేష్ తూమాటి పేరుతో 207, వెంకట వరప్రసాద్ పేరుతో 202, శ్రీకాంత్ కండేపు పేరుతో 194 ఫారం-7లను దరఖాస్తు చేశారని వివరించారు. వీటితోపాటు మరో 88 మంది పేర్లను ఏలూరి ఆ లేఖలో ఉదహరించారు.

పురాతన నాణేలు, కరెన్సీ నోట్ల ప్రదర్శన

ప్రజాశక్తి-తర్లుపాడు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్లా 20 సంవత్సరాల నుంచి సేకరించిన వివిధ పురాతన నాణేలు, కరెన్సీ నోట్లతో పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేశారు. మండలంలోని పలు ఉన్నత పాఠశాలల విద్యార్థులు సందర్శించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సుధాకర్ మాట్లాడుతూ వివిధ రకాల కరెన్సీ, నాణేల ప్రదర్శన ఆసక్తిని, ఆనందాన్ని, విజ్ఞానాన్ని విద్యార్థులకు అందిస్తుందన్నారు. కలుజువ్వలపాడు జడ్‌పి పాఠశాల, మీర్జాపేట జడ్‌పి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ సత్యనారాయణ, ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

గోడ పత్రికలను ఆవిష్కరిస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

మెగా డీఎస్సీ విడుదల చేయాలి: డివైఎఫ్ఐ

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

మెగా డీఎస్సీ వెంటనే విడుదల చేసి నిరుద్యోగులను ఆదుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఏఫ్ బాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సుందరయ్య భవనంలో ఈ నెల 25వ తేదీన విజయవాడలో జరుగునున్న డివైఎఫ్ఐ రాష్ట్ర స్థాయి సదస్సుకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఏఫ్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులకు సంబంధించి మెగా డీఎస్సీని విడుదల చేయాలని, అన్ని శాఖల్లో ఖాళీగా ఉన్న మూడు లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేసి నిరుద్యోగ యువతీ యువకులను ఆదుకోవాలని అన్నారు. అదే విధంగా కేంద్రంలో ఖాళీగా ఉన్న ఎనిమిది లక్షల ఉద్యోగాలను భర్తీ చేసి దేశంలోని యువతకు ఉపాధి కల్పించాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పరిశ్రమలను ఏర్పాటు చేసి స్థానికులకు 70 శాతం రిజర్వేషన్ కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఇలాంటి ఎన్నో సమస్యలపై డివైఎఫ్ఐ అలుపెరుగని పోరాటం చేస్తుందని కావున ఈ నెల 25 తేదీన విజయవాడ నగరంలో జరగనున్న డివైఎఫ్ఐ రాష్ట్ర స్థాయి సదస్సుకు డివైఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు ఎఎ రహీం, ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావు, డివైఎఫ్ఐ నాయకులు వి వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథులుగా వస్తున్న సందర్భంగా నిరుద్యోగ యువతీ యువకులు స్వచ్ఛందంగా పాల్గొని ఈ సదస్సును జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు షేక్ జబ్బార్, వై సురేష్ కుమార్, భాస్కర్, పవన్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

సమర్థవంతమైన ప్రజాస్వామ్య పరిపాలన జరగాలంటే యువత ఓటు ప్రాధాన్యతను తెలుసుకుని సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా రాష్ట్రం, దేశం ప్రగతిపథంలో ముందుకు సాగుతుందని మార్కాపురం తహసీల్దారు ఎస్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. స్థానిక శ్రీసాధన డిగ్రీ కళాశాలలో శనివారం ఉదయం ఓటుహక్కు ప్రాముఖ్యత, ఎన్నికల ప్రక్రియలపై యువతను చైతన్యపరిచే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ మార్చి 31-2023 నాటికి 17 సంవత్సరాలు నిండి 18వ సంవత్సరంలో అడుగుపెట్టినవారు సైతం ఓటరుగా నమోదు చేసుకోవచ్చని, వారికి 2024 మార్చి నాటికి 18 సంవత్సరాల వయస్సు నిండి ఓటు హక్కును వినియోగించుకునే అర్హత వస్తుందని, విద్యార్థులు అందరూ ఈ సదవకాశాన్ని అలక్ష్యం చేయకుండా వినియోగించుకొని ఓటరు కార్డు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఉపతహసీల్దారు డి భాగ్యలక్ష్మి ఇతర బూత్ స్థాయి ఆఫీసర్లు కళాశాల ట్రైనింగ్ మరియు ప్లేస్మెంట్ విభాగాధిపతి కెవిఎస్ఆర్ పవన్‌కుమార్, రీసెర్చ్ విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎమ్ శేషుకుమార్, కామర్స్ అధ్యాపకులు ఓ ఏడుకొండలు, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ పిఆర్‌కె ప్రసాద్, ఎకనామిక్స్ అధ్యాపకులు జి రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

డీఈఓ కార్యాలయం వద్ద ఫ్యాప్టో నిరసన

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు బాపట్ల జిల్లా విద్యా శాఖ అధికారి కార్యాలయం వద్ద శనివారం నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పదోన్నతి బదిలీ పొందిన ఉపాధ్యాయుల 2 నెలల పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని, వర్క్ అడ్జస్ట్‌మెంట్ ఉత్తర్వులను నిలుపుదల చేయాలని, జీవో నెంబర్ 117 నిలుపుదల రద్దు చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బడుగు శ్రీనివాస్, చైర్మన్, సురేష్, సెక్రటరీ జనరల్ నాయకులు సోషలిజం, వినయ్‌కుమార్, చాంద్‌బాషా, శ్రీనివాసరావు, సురేష్, వెంకటేశ్వరరెడ్డి, అమర్నాథ్, సుభాని, పరిశుద్ధరావు, ప్రసాద్‌బాబు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్స్‌కు సత్కారం

ప్రజాశక్తి-చీమకుర్తి: అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా గెలాక్సీ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫొటోగ్రాఫర్లను సత్కరించారు. శనివారం స్థానిక లక్ష్మణ స్టూడియోలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కురిచేటి వెంకట్ చేతుల మీదుగా మణి స్టూడియో అధినేత కె లక్ష్మణారెడ్డి, రాఘవేంద్ర స్టూడియో అధినేత గుండా ప్రసాదు, బండి సుబ్బయ్యలను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి వాస్తవాన్ని చిత్రరూపంలో, ప్రతిక్షణాన్ని ఒక మధుర జ్ఞాపకంగా చూపించగలిగేది ఫొటోగ్రాఫరే అన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి సహకరిస్తా

ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి • ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జర్నలిస్టుల సంక్షేమానికి తనవంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మీడియా కెమెరామెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎంసిఏ భవనంలో శనివారం జరిగిన ఫొటోగ్రఫీ దిన వేడుకలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సౌజన్యంతో చేపట్టిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. షేక్ ఇఫ్తేకర్ బాషా అధ్యక్షత వహించి మాట్లాడారు. మీడియా కెమెరామెన్ అసోసియేషన్ భవన్ ఏర్పాటుకు బాలినేని శ్రీనివాసరెడ్డి పూర్తి సహాయ సహకారాలు అందించారన్నారు. కరోనా కష్టకాలంలో కూడా బాలినేని శ్రీనివాసరెడ్డి ఎంతోమంది జర్నలిస్టులను ఆదుకున్నారని గుర్తు చేశారు. శిథిలావస్థకు చేరిన మీడియా కెమెరామెన్ అసోసియేషన్ భవన్‌ను నూతన భవనంగా నిర్మించేందుకు బాలినేని శ్రీనివాస రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకు ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. విలువలతో కూడిన కథనాలు ప్రచురించేలా జర్నలిస్టులు నడుచుకోవాలని సూచించారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లస్థలాలను మంజూరు చేసేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తానని బాలినేని తెలిపారు. ఈ సందర్భంగా మీడియా కెమెరామెన్ అసోసియేషన్ సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని అతిథులను, పలువురు జర్నలిస్టులను అసోసియేషన్ సభ్యులు సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన రక్తదాన శిబిరంలో రైస్ ఇంజనీరింగ్ కళాశాల, శ్రీ హర్షిణి కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమంలో నగర మేయర్ జి సుజాత, స్థానిక కార్పొరేటర్ యనమల నాగరాజు, ప్రకాశం జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ పి ప్రకాష్‌బాబు, ఎంసీఏ పూర్వపు అధ్యక్షులు, సీనియర్ ఫొటోగ్రాఫర్ వార్త వి నాగేశ్వరరావుతోపాటు ఎంసీఏ సభ్యులు, జర్నలిస్ట్ సోదరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

జెవివి ఆధ్వర్యంలో నేషనల్ సైంటిఫిక్ టెంపర్ డే

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

బాపట్ల జిల్లా వెదుళ్లపల్లి జడ్పీ హైస్కూల్లో జాతీయ శాస్త్రీయ దక్పథ దినోత్సవం శనివారం జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వరరెడ్డి, బాపట్ల జిల్లా అధ్యక్షులు వై. భాస్కరరావు ఆధ్వర్యంలో నరేంద్ర దబోల్కర్ పదో వర్ధంతి సందర్భంగా జనవిజ్ఞాన వేదిక కార్యకర్తలు విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెదుళ్లపల్లి జడ్పీ హైస్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు కే సుధ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కోట వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ నరేంద్ర దబోల్కర్ జీవిత చరిత్ర నేటి రేపటి తరాలకు ఆదర్శం అనే అంశంపై మాట్లాడుతూ నరేంద్ర దబాల్కర్ మహారాష్ట్రకు చెందిన వైద్యుడు రచయిత మేధావి గొప్ప తాత్వికుడు హేతువాది మూఢనమ్మకాల నిర్మూలనకై అవిశ్రాంతంగా పోరాడిన యోధుడు అని తెలిపారు అఖిల భారత నిర్మూలనా సమితిని మహారాష్ట్ర కేంద్రంగా స్థాపించి భారతదేశంలో మూఢనమ్మకాలకు అంధ విశ్వాసాలకు తొలగించే చట్టాలను ప్రతి రాష్ట్రంలో చేయాలని పోరాటం చేస్తున్న క్రమంలో 2013 ఆగస్టు 20న మతోన్మాదులు ఆయన మార్నింగ్ వాక్ చేస్తున్న సమయంలో హత్య చేశారని అన్నారు. పోరాటం ఫలించి ఆయన హత్యకు గురైన మరుసటి రోజునే మహారాష్ట్ర ప్రభుత్వం మూఢనమ్మకాల వ్యతిరేక చట్టం అమలులోకి తెచ్చిందని తెలిపారు. తరువాత కర్ణాటక ప్రభుత్వం కూడా మూఢనమ్మకాల వ్యతిరేక చట్టం తెచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కూడా జన విజ్ఞాన వేదిక, హేతువాద, మానవవాద సంఘాలు కూడా నరేంద్ర దబోల్కర్ స్ఫూర్తితో మూఢనమ్మకాల వ్యతిరేక చట్టం తేవాలని, అలాగే దేశంలో సమకాలీన పరిస్థితులలో అత్యవసరమని అన్నారు. జన విజ్ఞాన వేదిక బాపట్ల జిల్లా అధ్యక్షులు కే సుధ, ఇన్‌ఛార్జి హెచ్ఎం రామచంద్రరావు, రాంబాబు, రాధాకృష్ణ, కరుణాకర్, కళ్యాణి అనురాధ సుప్రియ సరస్వతి సుభాని తదితరులు పాల్గొన్నారు.

సైంటిఫిక్ టెంపర్ డే నిర్వహిస్తున్న జెవివి నాయకులు, ఉపాధ్యాయులు

ప్రజాశక్తి
7
ఆదివారం 20 ఆగష్టు 2023

సర్పంచిగా ఎన్నికైన అమ్మిశెట్టి

మున్నంగివారిపాలెం సర్పంచిగా అమ్మిశెట్టి

ప్రజాశక్తి - చుండూరు

మండలంలోని మున్నంగివారిపాలెం గత సర్పంచ్ శ్రీనివాసరెడ్డి మరణించారు. దీంతో సర్పంచ్ పదవికి ఉప ఎన్నికలు శనివారం జరిగాయి. గ్రామంలో మొత్తం 1584మంది ఓటర్లు ఉండగా 1321మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 83.33శాతం ఓట్లు పోలయ్యాయి. సర్పంచి పదవికి వైసిపి నుండి తిప్పిరెడ్డి మల్లేశ్వరరెడ్డి, జనసేన నుండి అమ్మిశెట్టి శ్రీరామమూర్తి పోటీలో నిలిచారు. పోలైన ఓట్లలో జనసేన బలపర్చిన అమ్మిశెట్టి శ్రీరామమూర్తికి 679, వైసిపి బలపర్చిన తిప్పిరెడ్డి మల్లేశ్వరరెడ్డికి 616ఓట్లు దక్కాయి. చెల్లని ఓట్లు పోను జనసేన బలపర్చిన అభ్యర్థి అమ్మిశెట్టి శ్రీరామమూర్తి 60ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు.

వైసీపీ ఖాతాలోకి పావులూరు

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

సర్పంచి లుదియమ్మ

మండలంలోని పావులూరు సర్పంచ్‌గా వైసీపీ బలపరచిన బొల్లెద్దు లుదియమ్మ 499 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. పావులూరు సర్పంచ్ బొల్లెద్దు పరిశుద్ధరావు మృతి చెందటంతో ఎన్నిక జరిగింది. ఆయన భార్య లుదియమ్మ పోటీ చేసి గెలుపొందారు. గ్రామంలో 3,677ఓట్లు ఉండగా 2,282 ఓట్లు పోలయ్యాయి. టిడిపి బలపరచిన కొత్తపల్లి మహేష్ బాబుకు 789ఓట్లు లభించాయి. జనసేన అభ్యర్థి వలేరు ఎలీషాకు 111ఓట్లు పోలయ్యాయి. నోటా కింద 42, చెల్లని ఓట్లు 52ఉన్నాయి. ఇంకొల్లు సిఐ వి సూర్య నారాయణ బందో బస్తు నిర్వహించారు. మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి తనయుడు గాదె మధుసూధ నరెడ్డి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటు వేశారు.

టిడిపి అభ్యర్థి విజయం

ప్రజాశక్తి - రేపల్లె

మండలంలోని బేతపూడి పంచాయతీ 7వ వార్డుకు శనివారం ఎన్నికలు జరిగాయి. వార్డులో 257ఓట్లకుగా 206 ఓట్లు పోలయ్యాయి. ఎన్నికల్లో టిడిపి బలపర్చిన అమృతలూరి సుజ్ఞానం తన ప్రత్యర్థి దోవారి నాగకుమారిపై 35ఓట్ల ఆధిక్యంతో గెలిచినట్లు ఎన్నికల అధికారి బి గోపాలకృష్ణ తెలిపారు. గెలుపొందిన సుజ్ఞానంకు ధ్రువీకరణ పత్రంను అందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె శివపార్వతి, యూపీఆర్డి కెఎస్ మల్లికార్జునరావు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ గ్యాస్ కనెక్షన్

ప్రజాశక్తి - కర్లపాలెం

ప్రతి నిరుపేద కుటుంబానికి గ్యాస్ కనెక్షన్ అందించడమే ఉద్దేశమని గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు ప్రసాద్ అన్నారు. స్థానిక హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ వద్ద ప్రత్యేక మేళా నిర్వహించారు. మేళాలో జడ్పిటిసి పిట్ల వేణుగోపాలరెడ్డి లబ్ధిదారు లకు స్టవ్, కనెక్షన్లు అందజేశారు. ప్రభుత్వాలు ప్రతి కుటుంబానికి ఒక కనెక్షన్ అందించాలని హెచ్‌పి గ్యాస్ ఆధ్వర్యంలో ఎన్‌సి, డీబీసీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

వాడీవేడిగా మండల పరిషత్ సమావేశం

- పనులు చేయకపోతే మీరు ఎందుకు
- సర్వసభ్య సమావేశంలో మాటల యుద్ధం
- తాసిల్దార్ వర్సెస్ ఎంపీటీసీ

సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దారు

ప్రజాశక్తి - పంగులూరు

మండల సర్వసభ్య సమావేశం వాడీ వేడిగా జంరిగింది. సమావేశంలో తహశీల్దారు పద్మావతికి, ముప్పవరం ఎంపిటిసి పూసల గంగాధర్‌కు మధ్య మాటల యుద్ధం జరిగింది. ఎంపిడిఒ జోక్యం చేసుకుని సర్దిచెప్పే ప్రయత్నం చేసినా ఫలితం లేదు. చివరికి తహశీల్దారు సమావేశం నుండి వెళ్లిపోయారు. ఎంపిపి తేళ్ల నాగమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. సమావేశంలో తహశీల్దారు మాట్లాడుతూ మీరు చెప్పినట్లు చేయటం మా వల్ల కాదని అన్నారు. దీంతో ఎంపిటిసి గంగాధర్ మీరు చేయాల్సిన పనులే చేయమని అడుగుతున్నాం. అర్హత ఉన్న పనులు చేయకపోతే ఇంకా మీరు ఎందుకని ప్రశ్నించారు. తాసిల్దార్ కార్యాలయంలో పనిచేసేవాళ్లు లేరని ఆరోపించారు. ఏదైనా పని కోసం వెళితే అనేక కారణాలు చెప్పి పని చేయడం లేదని అన్నారు. బెంగళూరు – విజయవాడ హైవే రైతుల భూములను ఆన్ లైన్ చేయమంటే సర్వర్ పనిచేయడం లేదని నెలలు తరబడి తిప్పించుకున్నారని ఆరోపించారు. గృహ నిర్మాణ శాఖలో వర్క్ ఇన్స్పెక్టర్‌గా పని చేస్తున్న సత్యవతి తమ గ్రామానికి రావాల్సిన పనిలేదని ఎంపీటీసీ పూసల గంగాధర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నతా ధికారుల అనుమతితోనే ఆమెను పనిలో చేర్చుకున్నామని, ఏదైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎంపీడీవో, హౌసింగ్ ఏఈ కిషోర్ కుమార్ తెలిపారు. జగనన్న కాలనీల్లో లబ్ధిదారుల నుండి ఇనుము, సిమెంటుకు డబ్బు వసూలు చేసిన కాంట్రాక్టర్ బాజిరెడ్డిపై వెంటనే కేసు నమోదు చేయాలని కోరారు. వివిధ శాఖల అధికారులు తమ శాఖల పనితీరును వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రాయని ప్రమీల, మండల ఉపాధ్యక్షులు ఎర్రం శ్రీనివాసరెడ్డి, రాయని వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

ఆ భూములు దళితులకే ఇవ్వాలి

కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి మాల్యాద్రి

ప్రజాశక్తి - బల్లికురవ రూరల్

మాట్లాడుతున్న అండ్రా మాల్యాద్రి

గత 30ఏళ్ల క్రితం కూకట్లపల్లి దళితులు, ఎస్టీలకు ప్రభుత్వం డీకే పటాలు మంజూరు చేశారని కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అండ్ర మాల్యాద్రి పేర్కొన్నారు. కొంతమంది పెత్తందారులు ఆక్రమించుకొని దళితులను భూములోనికి రానివ్వకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. అనేక సార్లు అధికారులకు చెప్పినా సమస్య పరిష్కారం చేయలేదని అన్నారు. కూకట్లపల్లి, గొర్రె పాడు దళితుల భూములను ఆయ న పరిశీలించారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించకుంటే ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్య.కా.సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తంగిరాల వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ నాయకులు బడుగు రూపేష్, భూ పోరాట కమిటీ సభ్యులు వేల్పుల ఏబు, వేల్పుల కోటేశ్వరరావు, పులి అంజయ్య, యోహాను, నాగేంద్రమ్మ పాల్గొన్నారు.

ఇంటింటి ఓట్ల పరిశీలనే కీలకం

ప్రజాశక్తి - రేపల్లె

తప్పులు దొర్లకుండా ఎన్నికల కమిషన్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ సంపూర్ణ ఓటర్ జాబితాను రూపొందించాలని తహశీల్దారు డి మల్లికార్జునరావు అననారు. బీఎల్వోల ఇంటింటి ఓటర్ల పరిశీలన కీలకమని అన్నారు. నల్లురు, చాటగడ్డ, కామరాజుగడ్డ, చోడాయపాలెం, పిరాట్లంక, చెన్నుపల్లివారిపాలెం, విశ్వేశ్వరం, శింగుపాలెం గ్రామాలలో ఇంటింటి ఓటర్ల పరిశీలన కార్యక్రమం చేపట్టారు. బీఎల్వోలు క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితాను పరిశీలించాలన్నారు. కొత్త ఓటర్ల నమోదు, మార్పుచేర్పులు, చనిపోయిన వారి ఓట్లు తొలగింపు వంటి వాటికి ఫారం 6, 6ఏ, 7, 8 ద్వారా అందించిన దరఖాస్తులను స్వీకరించాలని అన్నారు. ఒక కుటుంబంలోని ఓటర్లు అందరినీ ఒకే పోలింగ్ బూతులో ఉండేలా చూడాలన్నారు. డోర్ నంబర్లు లేనివి, ఒకే డోర్ నంబరుపై పదుల సంఖ్యలో ఉన్న ఓట్లను పరిశీలించాలని అన్నారు. సర్వీసు ఓటర్లు(మిలటరీ), ఎన్‌ఆర్‌ఐ ఓటర్ల వివరాలను సరిచేయడం వంటివి ఈ సర్వేలో చేస్తారన్నారు. పేర్లు, చిరునామాలు, ఫోన్ నంబర్లు, ఫొటో గుర్తింపు కార్డుల్లో మార్పులు, చేర్పులు చేయడం, తప్పొప్పులను సరిచేలని అన్నారు.

శంఖవరప్పాడులో వైసిపి విజయం

ప్రజాశక్తి - అద్దంకి

సంఖవరప్పాడు 8వ వార్డ్ ఉపఎన్నికలో వైసిపి బలపర్చిన బాపిరెడ్డి రాఘవరెడ్డి 60ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. వార్డులో 198ఓట్లకు 157ఓట్లు పోలయ్యాయి. వైసిపి అభ్యర్థి బాపిరెడ్డి రాఘవరెడ్డికి 108 ఓట్లు, సమీప టిడిపి బలపర్చిన అభ్యర్థి బత్తుల శ్రీనివాసరెడ్డికి 48 ఓట్లు వచ్చాయి. పోలింగ్ ప్రక్రియను తహశీల్దారు జివి సుబ్బారెడ్డి పరిశీలించారు. **భట్టిప్రోలు (వేమూరు) :** వరహాపురం 10వ వార్డుకు జరిగిన ఎన్నికలలో వైసిపి బలపర్చిన పిల్లి సుభాషిణి సమీప ప్రత్యర్థి వరికుటి కృష్ణకుమారిపై 25ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. వార్డు మొత్తం 149ఓట్లు ఉండగా 119ఓట్లు పొలయ్యాయి. సుభాషిణికి ఎన్నికల రిటర్నింగ్ అధికారి చొప్పర శేఖర్ బాబు ధ్రువీకరణ పత్రం అందజేశారు. **కారంచేడు :** స్వర్ణ 13వ వార్డుకు వైసిపి బలపరిచిన మట్టే యోహాన్ 179 ఓట్ల మెజార్టీతో గెలిచారు. 432ఓట్లకు 278ఓట్లు పోలయ్యాయి. జనసేన, టిడిపి బలపరిచిన అభ్యర్థి రాజేష్‌కు 48ఓట్లు వచ్చాయి. తాసిల్దార్ ఎస్ వెంకటరత్నం, ఈఓఆర్‌డి ఆర్ రమేష్ బాబు, కార్యదర్శులు ఎం శ్రీనివాసరావు, కె అంజయ్య ఉన్నారు. ఎంపీడీవో విజయలక్ష్మి ఎన్నిక సజావుగా నిర్వహించారు. కారంచేడు ఎస్ఐ శ్రీనివాసరావు బందోబస్తు నిర్వహించారు.

ఆదాయం తగ్గడం వల్లే బస్సులు తగ్గించాం

ప్రజాశక్తి - పంగులూరు

అద్దంకి డిపో ఆర్టీసీ బస్సులకు కలెక్షన్లు తగ్గినందువలనే అనేక రూట్లలో బస్సులు తగ్గించామని డిపో అసిస్టెంట్ మేనేజర్ సయ్యద్ మహబూబి తెలిపారు. ఆమెను శనివారం పంగులూరు వచ్చారు. పంగులూరు రూట్లో రెండు బస్సులే ఉండటం వల్ల ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని ప్రజాశక్తి ఆమె దృష్టికి తీసుకువచ్చింది. ఖర్చుకు తగిన ఆదాయం లేని కారణంగా బస్సులు తగ్గించామని ఆమె చెప్పారు. కరోనా సమయంలో ప్రయాణికుల సంఖ్య బాగా తగ్గిపోవడంతో బస్సులు తగ్గించామని అన్నారు. ఒక దశలో ఆర్టీసీ బస్సులు మొత్తం డిపోకే పరిమితం చేసామని అన్నారు. కరోనా పోయిన తర్వాత బస్సులు తిప్పటం మొదలు పెట్టామని అన్నారు. ఇంకా ప్రయాణికులు సంఖ్య పెరగలేదని చెప్పారు. ఇంకొల్లు నైట్ అవుట్ బస్సు లేకపోవడం వలన అద్దంకి వెళ్లాలంటే ఉదయం 8:30తర్వాత బస్సు ఉందని ఆమె దృష్టికి తెచ్చారు. డిపో పరిధిలో పల్లెవెలుగు బస్సులకు తోడు లగ్జరీ, ఎక్స్‌ప్రెస్ బస్సులున్నాయని అన్నారు. నంబరు, డిసెంబర్ నెలలో కొత్త బస్సులు వస్తే నైట్ అవుట్ బస్సులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. గ్రామాల్లో పల్లె వెలుగు బస్సులు తిరగాలంటే ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని అన్నారు. ప్రజలు సహకరించి బస్సులు ఎక్కితే తప్పకుండా బస్సుల సంఖ్య పెంచుతామని తెలిపారు.

బుద్దాం ఉప ఎన్నికల్లో టిడిపి విజయం

ప్రజాశక్తి - కర్లపాలెం

మండలంలోని బుద్దాం గ్రామం వార్డు ఉప ఎన్నికల్లో టిడిపి బలపరిచిన నర్రా వెంకటేశ్వర్లు గెలుపొందరని ఎన్నికల అధికారి షేక్ ఫైజుద్దీన్ తెలిపారు. గ్రామంలో 6వ వార్డుకు టిడిపి బలపర్చిన నర్రావెంకటేశ్వర్లుకు 82, మిద్దిబోయిన శ్రీనివాస్ కు 54 ఓట్లు వచ్చినట్లు తెలిపారు. 28ఓట్ల ఆధిక్యంతో టిడిపి అభ్యర్థి గెలుపొందారు. అనంతరం టిడిపి ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ గెలుపొందిన నర్రా వెంకటేశ్వర్లును అభినందించారు. తమ అభ్యర్థి గెలుపొందడం సంతోషంగా ఉందన్నారు. ప్రలోభాలకు లొంగకుండా గెలిపించడం అభినందనీయమని అన్నారు. **కొల్లూరు :** మండలంలోని దోనేపూడిలో శనివారం ఐదో వార్డుకు జరిగిన ఉప ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి కొల్లూరు శ్రీనివాసరావు తన ప్రత్యర్థిపై 64ఓట్లు ఆధిక్యంతో గెలుపొందారు. చిలుమూరు 4వార్డు ఎన్నికల్లోను టిడిపి అభ్యర్థి నింద్ర శివయ్య తన ప్రత్యర్థిపై 33ఓట్లు మెజార్టీతో గెలిచారు. రెండు చోట్ల టిడిపి అభ్యర్థులు విజయం పట్ల టిడిపి నాయకులు ఆనందం వ్యక్తం చేశారు.

గడప గడపకు కార్యక్రమంలో మంత్రి మేరుగ నాగార్జున

పేదల సంక్షేమమే లక్ష్యం : మంత్రి మేరుగ

ప్రజాశక్తి - చుండూరు

మండలంలోని మోదుగురులో గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మెరుగు నాగార్జున పాల్గొన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గడిచిన 4సంవత్సరాలు ప్రభుత్వ పథకాల అమలు గురించి వివరించారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి ప్రజలకు తెలిపారు. ప్రజల సమస్యలు తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జాలాది రూబేను, సర్పంచ్ భుక్యా శాలి, ఉప సర్పంచ్ అన్నపరెడ్డి రఘురాంరెడ్డి, ఎంపీటీసీలు ఆళ్ళ వెంకటరావు, వెంకటరమణారెడ్డి, బాల సరస్వతి పాల్గొన్నారు.

బోధనోపకరణాలు అందజేస్తున్న రోటరీ ప్రతినిధులు

బోధనోపకరణాలు పంపిణీ

ప్రజాశక్తి - అద్దంకి/ముండ్లమూరు

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ముండ్లమూరు మండలం బృందావనం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బోధనోపకరణాలు, శతకపద్యాల పుస్తకాలు, వ్రాతపుస్తకాలు అంద జేశారు. పుట్టంరాజు శ్రీ రామ చంద్రమూర్తి రెండవ కుమారుడు పుట్టంరాజు తాండవకృష్ణ పుట్టినరోజు సందర్భంగా వీటిని ఏర్పాటు చేశారు. దాతలు శ్రీరామచంద్రమూర్తిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రోటరీ సెక్రటరీ చప్పిడి వీరయ్య, జాయింట్ సెక్రటరీ తమ్మన శ్రీనివాసరావు, దాత శ్రీరామచంద్రమూర్తి, హెచ్ఎం సిహెచ్ జయరామిరెడ్డి, ఉపాధ్యాయులు గోపాలం శ్రీనివాసరావు, సిహెచ్ భాగ్యలక్ష్మి, దర్శి రోటరీ మాజీ అధ్యక్షులు సిహెచ్ వెంకటేశ్వరరెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

వీర సైనికులకు నివాళి

ప్రజాశక్తి -ఇంకొల్లు రూరల్

మేరీ మాటి మేరా దేశ్ కార్యక్రమాన్ని ఇడుపులపాడు విద్యా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్‌సిసి విద్యార్థులు నిర్వహించారు. దేశ స్వతంత్రం కోసం అమరులైన సమరయోధులకు, దేశ రక్షణ కోసం అమరులైన వీర సైనికులకు నివాళులర్పించారు. అమరులైన వీరుల జ్ఞాపకార్థం విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అజాధికా అమృత మహెూత్సవం ముగింపులో భాగంగా సమర యోధుల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎన్సిసి కేర్ టేకర్ బండారు అనిల్ కుమార్, పాఠశాల పిఇటి వసంత రఘుబాబు, కంబాలపాటి నరసయ్య, ఎన్సిసి క్యాండిడేట్స్ పాల్గొన్నారు.

చిన్నారిని ఆశీర్వదిస్తున్న ఎంఎల్ఎ గొట్టిపాటి

వేడుకకు హాజరైన గొట్టిపాటి

ప్రజాశక్తి - బల్లికురవ రూరల్

మండలంలోని కె రాజుపాలెంలో నాగభైరు బ్రహ్మయ్య నూతన గృహ ప్రవేశ వేడుకకు, మనుమరాలి ఓణీల వేడుకకు ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ హాజరై చిన్నారి లాస్యను ఆశీర్వదించారు. అనంతరం ఇటీవల అనారోగ్యానికి గురైన కె రాజుపాలెం మాజీ సర్పంచ్ మురళిని పరామర్శించారు. కొప్పెరపాడులో కామినేని వెంకటేశ్వర్లు మాతృమూర్తి నిర్యాణంనకు హాజరై ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించారు.

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

విద్యావ్యవస్థను

నీరుగార్చే విధానాలు మానుకోవాలి

- జీవో నెం.117ను రద్దు చేయాలి
- కలెక్టరేట్ వద్ద ఫ్యాప్టో నేతల నిరసన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

విద్యావ్యవస్థను నీరుగార్చే విధానాలను ప్రభుత్వం వెంటనే మానుకోవాలని ఫ్యాప్టో జిల్లా నాయకులు తెలిపారు. ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఒంగోలు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో జిల్లా నాయకులు మాట్లాడుతూ పని సర్దుబాటు పేరుతో అప్పర్ ప్రైమరీ పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేకుండా పాఠశాలలు మూతపడే పరిస్థితి తేవటం విచారకరమన్నారు. ఉపాధ్యాయులకు వెంటనే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 117 తెచ్చి విద్యావ్యవస్థను గందరగోళం చేశానిరని, ప్రాథమిక పాఠశాలలు ఎక్కువ సంఖ్యలో మూతపడ్డాయన్నారు. ఉపాధ్యాయులు బాధ్యతతో బోధన చేయలేని పనిభారం పెరిగిందన్నారు. వెంటనే జీవో నెంబర్ 117ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఫ్యాప్టో రాష్ట్ర నాయకులు పి.వెంకట్రావు, కె.శ్రీనివాసరావు, బి.రఘుబాబు, జిల్లా నాయకులు వి.జనార్ధన్ రెడ్డి, డి.శ్రీనివాసరావు, ఎస్.రవి, పి.సువర్ణ బాబు, కెవిజె అశోక్‌బాబు, సీనియర్ నాయకులు జె.విజసారధి, పివి సుబ్బారావు, సిహెచ్ ఆదినారాయణ, 100 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.